## జిల్లాలో 11,400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం



16లో...

కరీంనగర్ వార్త
బుధవారం 2, నవంబర్ 2022 | 16 పేజీలు

# మహిళలకు అండగా షీ టీమ్స్

16 లో..



- పోకిరీల ఆగడాలకు చెక్ పెడుతూ సేవలు
- జిల్లాలో 145 హాట్‌స్పాట్స్ ఎంపిక
- కళాశాలల్లో విద్యార్థినీలకు అవగాహన

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 01, ప్రభాతవార్త:**
మహిళల రక్షణే లక్ష్యంగా జిల్లాలో షీ టీమ్స్ పని చేస్తూ పోకిరీల ఆగడాలకు చెక్ పెడుతున్నారు. మహిళలకు, విద్యార్థినీలకు అండగా ఉంటూ వారికి చేరువయ్యారు. మహిళల భద్రతతో పాటు వారి సమస్యలకు కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కరిస్తున్నారు. కుటుంబ సమస్యలతో వచ్చే వారికి కౌన్సిలింగ్ చేసి కాపురాలు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. మహిళల, బాలికల వివరాలు బయట పెట్టకుండా వారి సమస్యలను కేవలం ఫోన్ ద్వారా, క్యూ ఆర్ కోడ్ ద్వారా చెప్పే అవకాశం కల్పిస్తూ మహిళలు, బాలికలకు జిల్లా షీ టీమ్స్ అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్నాయి. ఆపద సమయంలో మహిళలు, విద్యార్థినీలు ఎలా స్పందించాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ చైతన్యం చేస్తున్నారు.



# ప్రభుత్వ భూమి కబ్జా



- ప్రభుత్వ భూమి పరాధీనం - పట్టించుకోని అధికారులు
- లక్షల భూమిని దక్కించుకునే ప్రయత్నం
- గత అధికారుల తప్పిదాలతోనే ఆగడాలు
- కబ్జా భూమిని జిల్లా కలెక్టర్ కాపాడాలంటున్న స్థానికులు



2 లో..

**కోనరావుపేట,ప్రభాతవార్త:**
భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాల పర్వానికి తెరలేపారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములనీ చూడకుండా ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు పాగ వేసేస్తున్నారు. గతంలో రెవెన్యూలో ఉన్న లోసగులను పట్టుకోని, కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమి కబ్జాలకు పాల్పడ్డారు. లక్షల విలువ చేసే భూమి కాస్త పరుల అధీనంలోకి వెళ్లిపోయింది. ఆ భూమిని కాస్త దక్కించుకునేందుకు కబ్జాదారులు పట్టా చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో విలువైనా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది.



2 లో..

- సిఎం కేసీఆర్ చెప్పేది ఒకటి చేసేదొకటి
- వైయస్సార్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలం
- రైతుల సబ్సిడీలు ఎత్తివేసిన ఘనత సిఎం కేసీఆర్‌ది
- కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల పాలు
- రోడ్లపై తిరుగుతున్న నిరుద్యోగులు, యువత
- సిఎం కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంటుంది
- వైయస్సార్‌టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిల

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పాటు చేసుకున్న తెలంగాణలో సిఎం కేసీఆర్ అసమర్థ పాలనతో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయింది. అంతేకాకుండా రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సిఎం కేసీఆర్‌పై మండిపడ్డారు.

# కూరగాయలతో రోడ్డెక్కి ధర్నా

**ఏళ్ళు గడుస్తున్నా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూపులేనా : విక్రయదారులు**




8వ పేజీలో...

# ప్రభుత్వ భూమి కబ్జా

**మొదటి పేజీ తరువాయి...**

మల్కపేట గ్రామ శివారులో నిర్మించిన 3.5 నీటి సామర్థ్యం కలిగిన ప్రాజెక్ట్‌లో పలువురి భూములను కొల్పోయారు. కాగా అందులో భాగంగా ప్రాజెక్ట్ బండ్ 6 కట్ట కోసం 647 ఉన్న భూమి తీసుకోవడం జరిగింది. ఆ సర్వే నెంబర్‌లో 77-19 భూమి ఉంది. అందులో నుంచి 60 ఎకరాల వరకు కట్ట నిర్మాణానికి వినియోగించుకోగా, 2 ఎకరాల 08 గుంటల భూమి ఇతరులకు పట్టా అయింది. మిగిలిన 15 ఎకరాల 11ల భూమి కాస్త ఇతరులు కబ్జాకు యత్నిస్తున్నారు. ఆ భూమి చుట్టు ఉన్న కొందరు ఈ విలువ గల భూమి కాజేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కాగా ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతాన్ని పర్యటాక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమయత్తం అవుతున్నారు. దీంతో ఈ భూమి కాస్త మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది. అందుకే ముందస్తుగా ప్రభుత్వ భూమిని కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. అయితే గతంలో దళితులకు ప్రభుత్వ మూడెకరాలు భూమిని పంపిణీ చేసేందుకు ప్రైవేట్ భూమిని కొనుగోలు చేసి మరి దళితులకు భూమిని పంపిణీ చేసింది. అప్పుడే ప్రభుత్వం అక్కడే ఉన్నప్పటికి అప్పటి అధికారుల తప్పుడు సమాచారంతో ప్రభుత్వం లక్షలు వెచ్చించి దళితులకు భూమిని కొనుగోలు చేసి పంపిణీ చేసింది. ఆ సమయంలో ఈ భూమిని వినియోగిస్తే,





ప్రభుత్వ భూమి పరుల పాలుకాకుండా ఉండడంతో పాటు, ప్రభుత్వ ఖాజానా గండి పడేది కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన అధికారులు పైసలకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములకు ప్రొసిడింగ్‌లు ఇవ్వడంతో ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో కబ్జాలకు గురైంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, తిరిగి క్షేత్రస్థాయిలో సర్వే చేయిస్తే, విలువైనా ప్రభుత్వ భూమి కబ్జాకు కాకుండా గురికాకుండా కాపాడిన వారు అవుతారని స్థానికులు కోరుతున్నారు.



**ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు: నరేందర్, తహసీల్దార్ కోనరావుపేట**

ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన ఊపేక్షించేది లేదు. ఎంతటి వారైనా వారి పై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూమి కబ్జా చేసిన ఎవరికి పట్టా ఇవ్వడం జరుగుదు. కబ్జాకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చేసి, ఆ భూమిని స్వాధీనం చేసుకుంటాం. 647 సర్వేలో ఎంత మేరకు ప్రభుత్వ ఆధీనంలో ఉందో సర్వే చేసి, దానిని తిరిగి తాము స్వాధీనం చేసుకుంటాం.

**కబ్జా భూమిలో చెట్ల పెంపకం చెపడతాం..: కిషోర్, డీఈ మల్కపేట ప్రాజెక్ట్**

మల్కపేట ప్రాజెక్ట్ బండ్ 6 కట్ట ప్రాంతంలో భూమిని కబ్జా గురైతే, దాని పై సర్వే చేయిస్తాం. అందులో కబ్జాకు గురైనా భూమిలో చెట్ల పెంపకం చెపడతాం. ప్రాజెక్ట్ పనులు పూర్తి అయ్యే దశకు చెరుకున్నాయి. త్వరలో ప్రారంభం కాగానే ప్రాజెక్ట్ కింద ఉన్న భూమిని స్వాధీనం చేసుకోని చెట్లపెంకం చేపడతాం. కబ్జా చేసినప్పటికి ఎప్పటికి భూమి మాత్రం ప్రాజెక్ట్‌కు మాత్రమే దక్కుతుంది.

# తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతుంది

**మొదటి పేజీ తరువాయి...**

జగిత్యాల జిల్లా పాత బస్టాండ్ వద్ద మంగళవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగులో వైయస్ షర్మిల ప్రసంగించారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ అధికారం చేపట్టి 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నిరుపేదలకు ఇప్పటివరకు ఒక్క బెడ్‌రూం నిర్మించలేదని, అలాగే రైతులకు సబ్సిడీలు అన్ని ఎత్తివేశాడని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ అనేక వాగ్దానాలు చేసినప్పటకీ ఒక్కటికూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని, మాటల్లో మాత్రమే చేతల్లో ఒక్క పని కూడా పూర్తి కాలేదన్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం మాత్రమే పదవులను అనుభవిస్తూ డబ్బులు దోచుకున్నారని, సామాన్య ప్రజలను ఆర్థికంగా దిగజార్చుతూ రాష్ట్రాన్ని దివాలతీసారన్నారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్యార్థులకు ఉచితంగా విద్య, ఉచిత వైద్యం, మహిళ సంఘాల ఏర్పాటు, ఐకెపి సెంటర్ల ఏర్పాటు, రైతుల రుణమాఫీ, రైతులకు విత్తనాలు, ఎరువులు, పనిముట్లపై సబ్సిడీ అందించిన ఘనత వైయాస్సార్‌దేనని అన్నారు. వైయస్సార్ కాలంలో వరద కాలువ ఏర్పాటు చేసి మిడ్ మానేరుకు, తాగు, సాగు రైతాంగానికి, ప్రజలకు అందజేసి లక్షా 60 వేల ఎకరాలకు నీళ్లు అందించారు. 35 వేల కోట్లతో వైయస్సార్ ప్రాజెక్టుకు ప్రణాళిక వేస్తే సిఎం కెసిఆర్ 1 లక్ష 20 వేల కోట్లుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి 70 వేల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ డబుల్ బెడ్‌రూం ఇస్తామని, ఉద్యోగాలు ఇస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని వాగ్ధానాలు చేసి ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అర్హులకు అందిజేయలేదని మండిపడ్డారు. వైయస్సార్ సిఎంగా ఉన్న కాలంలో జగిత్యాలలో మ్యాంగో మార్కెట్, జెఎన్టీయు, అగ్రికల్చర్ కాలేజి, డిగ్రీ కాలేజీలు, ఇంటర్ కాలేజిలు, వాటర్ ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నగరబాట, పల్లె బాట చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించారని అన్నారు. ప్రతి గ్రామంలో వైయస్సార్ చేసిన సేవలు, అభివృద్ధి



పనులు గురించి రైతులు, ప్రజలు కొనియాడారని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో 22 వేల కుటుంబాలు గల్ఫ్‌లో బతుకుతున్నాయి. గల్ఫ్ బాధితుల కోసం వైయస్సార్ ఎంతో తపించారు. గల్ఫ్ బాధితులను ఇప్పుడు కెసిఆర్ మోసం చేశారు. గతంలో గల్ఫ్‌లో ఎవరైనా చనిపోతే వైయస్సార్ ఎయిర్‌పోర్ట్‌లోనే లక్ష రూపాయల చెక్కు ఇచ్చేవాడు. ఇప్పుడు కెసిఆర్ 5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ కంటి డాక్టర్ కానీ ప్రజల సమస్యలు మాత్రం ఆయన కంటికి కనిపించవని, ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం అంతర్గాం ఎమ్మెల్సీ కవిత దత్తత తీసుకొని ఎలాంటి అభివృద్ధి జరుగక పోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి కెటిఆర్ 420 లాగా అబద్దాలు ఆడటం సరికాదన్నారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్‌కు ఓటు వెయ్యకపోతే పింఛన్లు, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని ఓటర్లను బెదిరించడం సిగ్గుచేటని కెసిఆర్ ఇంటినుండి డబ్బులు ఇవ్వడం లేదని, ప్రభుత్వ సొమ్మని అలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌టిపి జిల్లా అధ్యక్షులు చదల సత్యనారాయణ, అధికార ప్రతినిధి డా. నాగేష్, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు కాముని గంగాధర్, రాజమల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజలకు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి పాత్ర కీలకమైంది



**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి పాత్ర కీలకమైందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలోని పోలీస్ స్టేషన్‌ల రిసెప్షన్ అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతీ ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం కల్పించడంలో రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల సానుభూతితో వ్యవహించాలని తెలిపారు. అక్టోబర్ నెలలో రిసెప్షన్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను సిపి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి అఖిల్ మహాజన్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపిమోహన్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రిసెప్షన్ వర్టికల్ ఇన్‌ఛార్జి పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఐటి కోర్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రాము, రహీం, రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో డిఈఓ ఆకస్మిక తనిఖీ

ఆళ్ళపల్లి ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖధికారి సోమశేఖర్‌శర్మ ఉమ్మడి గుండాల మండలంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసారు. ఎఫ్ఎల్ఎన్ 15 రోజుల ప్రత్యేక యాక్షన్‌లో భాగంగా మంగళవారం ఆళ్ళపల్లి మండలంలోని పాతూరు, రాఘవాపురం, మార్కోడు, ఆళ్ళపల్లి పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యలను స్వయంగా పరిశీలించారు. మార్కోడ్ జెడ్పిహెచ్‌యస్, ఏంపీపీఏస్ మార్కోడ్ పాఠశాలలో విద్యార్థులు విద్యలో వెనుక పడి ఉండడాన్ని గమనించి అక్కడ ఉపాధ్యాయులపై కొంచం అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రత్యేక శ్రద్ధవహించి, మెరుగైన విద్యాభోదనా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జెడ్పిహెచ్‌యస్ ఆళ్ళపల్లి పాఠశాలలో గతం 43 విద్యార్థులు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 105 చేరడాన్ని చూసి ప్రధానోపాధ్యాయులు బి.వీరన్నని పాఠశాలలో ఉపాధ్యాయులను అభినందించారు. చదువులో కూడా విద్యార్థులు అనుకున్న సామర్థ్యలలో ముందంజలో వున్నారని ప్రశంసించారు. తదుపరి విలేకరుల సమావేశంలో రాఘవాపురం, వలసల గ్రామాలకు ఉపాధ్యాయులను కేటాయించారు. ఇక ముందు పాఠశాలలు సజావుగా సాగుతాయాన్ని చెప్పారు. ఏంపీపీ మాట్లాడుతూ.. మండలంలో సైన్స్ ఫేర్ నిర్వహిస్తే బాగుంటుంది అని అడిగితే తడువుగా డిసెంబర్ నెలలో నిర్వహించటానికి సాధ్యఅసాధ్యలను పరిశీలించి, తెలియపర్చుతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.కృష్ణయ్య, ఏఎంఓ నాగరాజు శేఖర్, సైదులు, రాఘవాపురం సర్పంచ్, ఏంపీపీయస్ ఆళ్ళపల్లి ప్రధానోపాధ్యయులు బి.రమేష్, లక్ష్మీపురం ప్రధానోపాధ్యాయులు మోమన్ బాబు, పాఠశాల సిబ్బంది, సీఆర్‌పీ రామయ్య పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డిసిపి చంద్రమోహన్



**కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండి అప్రమత్తంగా ఉండాలని డిసిపి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో కళాశాలలో షీటీమ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి చంద్రమోహన్ హాజరై మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్ళు వివిధ రకాల లింక్‌లను మోబైల్‌కు పంపగానే ఆ లింకులను ఓపెన్ చేయగానే వారు మోబైల్‌ను హ్యాక్ చేసి బ్యాంక్ అకౌంట్, పిన్ నెంబర్లు తెలుసుకొని అకౌంట్లలోని డబ్బులను కాజేస్తున్నారని ఆయన తెలిపారు. మరి కొంత మంది హ్యాకర్లు వీడియో చాట్‌ల పేరుతో ఆప్‌లను డెవలప్ చేసి వాటి ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఇలాంటి నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండి సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కవద్దని ఆయన సూచించారు. ఈ కార్య-క్రమంలో ఏసిపిటి శ్రీనివాస రావు, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, షీటీమ్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్, కరీంనగర్ త్రిటౌన్ ఇన్స్‌స్పెక్టర్ దామోదర్‌రెడ్డి, షీటీమ్ ఎఎస్ఐ విజయమణి, షీటీమ్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతోనే హత్య

### నిందితుని అరెస్ట్

**కోరుట్ల, ప్రభాతవార్త**
కోరుట్ల విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో కుటుంబ కలహాలతో ఎర్ర చంద్రయ్య తన సొంత భార్య గంగరాజును హత్య చేసినట్లు కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు తెలిపారు. నిందితున్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం అరెస్ట్ చూపారు. సీఐ రాజశేఖర్‌రాజు వివరాల ప్రకారం యెఖీన్‌పూర్‌కు చెందిన ఎర్ర సుధీర్ అనే వ్యక్తి ఈ నెల 31ఉదయం పోలీసుస్టేషన్ వచ్చి తన తల్లి గంగరాజు ఇంట్లో లేదని తన తండ్రి చంద్రయ్యపై అనుమానం ఉందని పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరిపి రెండు గంటల్లో నిందితుడు చంద్రయ్యను అరెస్ట్ చేశామని నిందితుని వాంగ్మూలం ప్రకారం చంద్రయ్య తాగుడుకు బానిసై తన భార్యతో గొడవపడి ఈ నెల 30న తెల్లవారుజామున 4గంటలకు తన భార్య గంగరాజును రోకలిబండతో మోహంపై కొట్టి చంపి వొంటిపై ఉన్న బంగారు అభరణాలు దొంగలించి ఆమె శవాన్ని మూఠకట్టి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాన్‌లో పడవేసినట్లు తెలిపారు. కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజు, సిబ్బంది రాజయ్య, హలీం, రాజేశ్వర్, ఎల్లయ్య, విజయ్‌లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి మృతురాలి శవం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపులో భాగంగా మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ శివారులో గల



శివగంగ వద్ద ఎస్సారెస్పీ కెనాల్ మృతురాలి శవం లభ్యం కాగా, పంచనామా నిర్వహించి, నిందుతుడు చంద్రయ్య నుండి మృతురాలి బంగారు అభరణాలు, పుస్తెలతాడు, చెవి కమ్మలు స్వాధీనం చేసుకున ్నట్లు వివరించారు. ఫిర్యాదు అందిన రెండు గంటల్లోని నిందితున్ని, మృతురాలి శవాన్ని, అభరణాలు స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజులతో పాటూ సిబ ్బందిని కోరుట్ల సీఐ అభినందించి, రికార్డ్‌కై ఉన్నతాధికారులకు నివేదించారు.

# కుక్కల బెడద నుండి కాపాడండి

### - పిచ్చి కుక్క స్వైర విహారం
### చిన్నారికి తీవ్ర గాయాలు





**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాలో ్ల కుక్కల బెడద పెరిగిపోయిందని వాటి నుండి ప్రజలకు హాని కలిగించే అవకాశం ఉన్నందున వాటిని తరలించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎయంఆర్ గార్డెన్ సమీపంలోని బీడీ కంపెనీలో పనిచేస్తూ అందులోనే నివాసం ఉంటున్న ఓ కుటుంబంపై సోమవారం రాత్రి పిచ్చి కుక్క ఇంట్లోకి చొరబడి స్వైర విహారం చేయడంతో నీర్జా అనే ఏడు సంవత్సరాల చిన్నారికి మొహం, ముక్కుపై పెద్ద గాయం అయిందని, స్వరా అనే మూడేళ్ల చిన్నారిపై ఈ చిన్నారుల తల్లి హరిప్రియపై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిపై అలాగే ఆ పక్కనే ఉన్న పల్లవి అనే మహిళపై కూడా కుక్క దాడి చేయడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రి పోతుగల్ పీహెచ్‌సికి తీసుకెళ్లగా అక్కడి వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించిన అనంతరం ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో ఉలిక్కిపడిన మండల ప్రజలు మా గ్రామంలో కుక్కల బెడద లేకుండా చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతుండగా గతంలో గ్రామాల్లో కుక్కల బెడద పెరిగినప్పుడు మందు పెట్టి చంపేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కుక్కలను చంపడం నేరంగా పరిగణిస్తారని మేమేమీ చేయలేమని ప్రజాప్రతినిధులు ప్రజలతో ఖరాకండీగా చెప్పడంతో కనీసం మత్తు మందు ఇచ్చి గ్రామాల్లో నుండి దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కుక్క దాడిలో గాయపడిన వారికి తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స అందించిన పీహెచ్‌సీ వైద్య సిబ్బందిని 108 సిబ్బంది కిషన్, ప్రశాంత్‌లను పలువురు అభినందించారు.

# చలి గుప్పిట వసతి గృహాలు

### - అందని రగ్గులు చలికి గజగజ వణుకు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
వసతి గృహాల్లో విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. చలికాలం రావడంతోనే హాస్టల్లో ఉండే పిల్లలు అల్లాడిపోతున్నారు. రాత్రివేళ కప్పుకొని పడుకునేందుకు సరిగ్గా దుప్పట్లు లేక చలికి వణికిపోతున్నారు. కంటి నిండా కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో నిద్రలేని రాత్రులతో జాగరణ చేస్తున్నారు. ప్రభుత్వ వసతి గృహాలను పరిశీలించగా విద్యార్థులు చలి బాధలు చలింపచేశాయి. కొన్నిచోట్ల పాతవారికి దుప్పట్లు అందజేసిన ప్రవేశాలు ఆలస్యంగా పొందిన కొత్త విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వకపోవడంతో వారు గజగజ వణికిపోతున్నారు. ఇక దుప్పట్లు ఇచ్చిన చోట కూడా పలుచనివి ఇవ్వడంతో అవి చలి నుంచి రక్షణ కల్పించలేకపోతున్నాయని ఇలా చలి పులి విద్యార్థుల వెన్నులో వణుకు పుట్టిస్తుంది. సిరిసిల్ల ప్రగతినగర్‌లో ఉన్న బిసి బాలుర వసతి గృహంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 30 మంది విద్యార్థులు ఉండగా వీరికి రగ్గులు ఇంతవరకు అందజేయక విద్యార్థులు ఇంటి నుండి తెచ్చుకున్న దుప్పట్లతో కాలం వెళ్లదీస్తున్నారు. సుందరయ్యనగర్‌లో ఉన్న ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు గత సంవత్సరం రగ్గులు ఇచ్చారు. కొత్త బస్టాండ్‌లో ఉన్న బీసీ కాలేజీ హాస్టల్‌లో ఇప్పటి వరకు బెడ్ షీట్, దుప్పటి మాత్రమే ఇచ్చారు.



రగ్గులు ఇంతవరకు ఎప్పుడు ఇవ్వలేదని విద్యార్థులు వాపోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ హాస్టల్స్ 13 ఉన్నాయి. ఇందులో ప్రీ మెట్రిక్స్‌లో 403 విద్యార్థులు, పోస్ట్ మెట్రిక్‌లో 557 విద్యార్థులు ఉన్నారు. జిల్లాలో బీసీ హాస్టల్స్ 9 ఉన్నాయి. ఇందులో



ప్రీ మెట్రిక్ 240 విద్యార్థులు, పోస్ట్ మెట్రిక్ 354 విద్యార్థులు ఉన్నారు. ఈ సంవత్సరం రగ్గులు ఇంకా అందలేదని విద్యార్థులు వాపోతున్నారు. చలికి తట్టుకోలేక పోతున్నారు. వెంటనే అధికారులు చలి నుంచి విద్యార్థులను కాపాడాలంటున్నార. స్పందించి రగ్గులు అందజేయాలని విద్యార్థులు అడుగుతున్నారు.

**రగ్గులు ఆర్డర్ ఇచ్చారు...**

-జిల్లాలో ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు ఈ చలికాలం రగ్గులు అందజే యడానికి ఆర్డర్ ఇచ్చారు. తొందరలోనే విద్యార్థులకు అందజేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి అభివృద్ధిశాఖ మరియు ఎస్సీ అభివృద్ధిశాఖ (అదనపు బాధ్యతలు) అధికారి మోహన్‌రెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# కో సిగ్నేచర్ తీర్మానంతో బిల్లులు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి పనుల బిల్లులు గాని గ్రామపంచాయతీ సిబ్బంది జీతాల విషయంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ సంతకం పెట్టడానికి నిరాకరిస్తే కో సిగ్నేచర్ తీర్మానం చేసి బిల్లును తీసుకోవచ్చని ఎంపిడివో రామ్మోహన్ చారి తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి పనుల బిల్లుల విషయంలో ఉపసర్పంచ్‌లు సంతకాలు చేయడానికి ఇబ్బందికి గురి చేస్తే ఆ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి ఏదైనా ఒక వార్డు సభ్యుని ఎంచుకొని కో సిగ్నేచర్‌గా ఎంచుకొని తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్ సూపరిండెంట్ సురేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని పలు కిరాణ దుకాణాలు, ప్లాస్టిక్ సామను విక్రయ దుకాణాలు, ఇతర షాపులను మున్సిపల్ అదికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. అలాగే రోడ్లపై చెత్తను రోడ్లపై వేసి వారికి సైతం జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు చర్మవ్యాధి టీకాల అందజేత

**రాయికల్, ప్రభాతవార్త**



మండలం లోని రాజనగర్ గ్రామం లో పశు వులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.నరేష్‌కుమార్ సంద ర్శించారు. గ్రామంలోని 85గేదెలకు, 28ఆవులకు మొత్తం 113పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పశుగణ సహాయకులు ఎం.ఎ.ఖాలీక్యూ, ఎం.రాజగంగారాం, పశువైద్య సహాయకులు రమణ, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు

**ఏఓ మోహన్**

*రామగిరి, నవంబర్01, ప్రభాతవార్త*

ఆయిల్ ఫాం పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని, ఆయిల్ ఫాం పంటల సాగులో అంతరపంటలు సాగుచేస్తూ అనేక లాభాలు అర్జించవచ్చాని రామగిరి మండల వ్యవసాయ వీస్తరణ అధికారి, ఏఓ భూక్య మోహన్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ మైదం కుమార్ అధక్ష్యతన ఆయిల్ ఫాం సాగుపై నిర్వహించిన అవగహన సదస్సులో పాల్గోన్న రైతులనుద్దేశించి ఏఓ భూక్య మోహన్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫాం సాగుతో అధిక లాబాలను సాధించవచ్చని చెప్పారు. ప్రతి మొక్క ధర రూ.213 ఉందని, కానీ రైతు కేవలం మొక్కకు రూ.20 చెల్లించి, ఎకరాకు రూ.1140 విలువ గల డిడిని చెల్లించి



మొక్కలను పొందవచ్చని అన్నారు. ఈ సాగుకు ప్రభుత్వం కూడా సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం మొక్కటు నాటాక మధ్యలో అంతరపంటలు మొక్కజొన్న, అరటి, పూల మొక్కలు, పొద్దుతిరుగుడు, పెసలు, మిపుములు, అలసందలు, పొగాకు, వేరుశనగ, నువ్వులు, కూరగాయాల తదితర వేసుకోవచ్చని దీంతో అధిక లాభార్జన పొందవచ్చన్నారు. అదే విధంగా ఆయిల్ ఫాం ఉత్పత్తి నాలుగో సంవత్సరం నుంచి ప్రారంభమైతుందని, 10నుంచి 12టన్నుల దిగుబడితో 25 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ ఆయిల్ ఫాం సాగు చేయాలని అసక్తి ఉన్న రైతులు తమను సంప్రదిఒచాలని, లేదా ఉద్యానవన అధికారిని కానీ తిరుమల ఆయిల్ కంపెనీ ప్రతినిధిని సంప్రదించా లన్నారు. ఈ అవగహన కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, వ్యవసాయ వీస్తరణ అధికారి వేల్పుల నవీన్, రైతు బంధు గ్రామశాఖ అధ్యక్షులు ఏలువాక కొమురయ్య, తిరుమల ఆయిల్ కంపెనీ అనిల్, రైతులు గాజుల ప్రసాద్, దాసిపెల్లి రాజిరెడ్డి, మైదం ఓదెలు, ఇల్లందుల సంజీవ్, తదితరు లున్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన పూర్మా రాయమల్లు (73) చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచందర్ రావు తెలిపారు. రాయమల్లు తను ప్రతినిత్యం చేపలు పట్టడానికి వావిలాల గ్రామంలోని పెద్ద చెరువు వద్దకు వెళ్తుంటాడని అలాగే సోమవారం కూడా చేపల వేటకోసమని వెళ్ళి తాను తెచ్చుకున్న గాలాన్ని చెరువులో వదలడానికి సిద్ధం చేస్తుండగా తన వల తన కాళ్ళకు చుట్టుకుని జారీ చెరువులో పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు మృతుని కుమారుడు కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైయినీ అధికారుల పర్యటన

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



తిమ్మాపూర్ మండలంలో ఆల్ ఇండియా సర్వేసెస్ శిక్షణ అధికారులు పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. శిక్షణలో భాగంగా గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో అభివృద్ధి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వనరుల వినియోగం గురించి తెలుసుకున్నారు. పంటల సాగు, ఇతర ఉపాధీ అవకాశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు తీరు తెలుసుకున్నారు. ప్రజలతో మమైకమై గ్రామీణ జీవన విధానం గురించి తెలుసుకున్నారు.

## రేపు సైన్స్ ఉపాధ్యాయులకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌పై శిక్షణా కార్యక్రమం

**- డిఇఓ డి.మాధవి**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టల రూపకల్పన ప్రక్రియపై జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులకు ఈ నెల 3వ తేదీన శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే ఈ శిక్షణకు జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ, కెజిబివి, రెసిడెన్షియల్, ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు విధిగా సకాలంఒల హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావును 9951504622 ద్వారా సంప్రదించాలని సూచించారు.

## వరి పొలాలకు పొట్ట పురుగు తగలి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర వరి పంటలో బర్లు మేపుతున్న సందర్భంలో అక్కడికి వెళ్ళిన రైతులు ఈ సందర్భంగా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో రైతులు వేసిన పంటకు పొట్ట పురుగు తగిలి వరి పొలాలు అన్ని దెబ్బతిన్నాయని అందులో 60 శాతం మంచి గుండి 40 శాతం పొట్ట పురుగు తగిలి రైతులు చాలా మంది నష్టపోవడం కాకుండా మంచిగున్న వరికి దుంప రోగం రావడంతో రైతులు పెట్టుబడి పెట్టి.... పెట్టుబడి కూడా రాదు అనే బాధతో వరి పొలాన్ని కంచగా అనుకొని బర్లు మేపుతున్నారు. అలాంటి రైతులు నష్టపోకుండా వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లాలో ఉన్నటువంటి నష్టపోయిన రైతులందరని గుర్తించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, జంగం కొమురయ్య, బావు మల్లయ్య, యాదగిరి స్వామి, వడ్లకొండ మల్లారెడ్డి, సిరిసాటి వీరయ్య, జంగ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోడోయాత్రలో పాల్గొన్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మంగళ వారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో ఐఎన్‌టియుసి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాత్రకు ఘన స్వాగతం పలికి యాత్రలో పాల్గొన్న వారిలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ రెడ్డి, ఆర్‌డి.చంద్రశేఖర్, త్యాగరాజు, నాయకులు, కార్యకర్తలున్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగుతున్న ఈ యాత్రలో ఐదో రాష్ట్రం తెలంగాణఅని తెలిపారు. భారత్ జోడో యాత్ర తెలంగాణలోనే 1500 కిలోమటర్ల మైలు రాయిని దాటనుందని ఈ యాత్రకు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అంతేగాకుండా దేశంలోని పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులే కాకుండా విదేశాల నుంచి కూడా విశేష ఆదరణ వస్తుందని చెప్పారు. ఈ యాత్ర తరువాత 56 అడుగుల చాతిగల ప్రబుద్ధుడు, లిల్లీఫుట్ అయ్యే అవకాశం ఉందని, భారత దేశంలో రాహుల్ గాంధీఅతి పెద్ద నాయకునిగా మారే అవకాశం ఉందని అన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా మాస తిరునక్షత్ర వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వర ఆలయంలో స్వామి వారి మాస తిరునక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అబిషేకార్చనలు చేపట్టారు. ఉదయం 4.30నుండి రాత్రి 10.30ల వరకు ఆలయ చుట్టూ 108ప్రదిక్షణలు జరిగాయి. శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమాలు చేపట్టారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, పూజరి బీర్నంది నరసింహాచారి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*




కార్మికుల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐటీయూసీ అని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయం, సి.ప్రభాకర్ భవనంలో కార్మికులతో అరుణ పతాకం ఎగురవేశారు. కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోట్లుగా విభజించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సీయం కేసీఆర్ ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. సమానపనికి సమానవేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇవ్వాలని, పీఆర్‌సీ బకాయిల డబ్బులను వెంటనే కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఎండి.ఉస్మాన్, అశోక్, గంగారాం, గంగు, లక్ష్మణ్, ముత్తయ్య, సాయినాథ్, రమేష్, లచ్చయ్య, హమాలీ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## రెండవ రోజు రిలే దీక్ష

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*




పట్టణంలో స్వర్ణకారులు, వ్యాపారులు, కార్మిక యువజన సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్ష మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద ఎత్తున కార్పోరేట్ స్థాయి జ్యువెల్లరి షాపు పెట్టడం ద్వారా స్థానిక వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ దీక్షకు జగిత్యాల రాయికల్, మేడిపల్లి, కార్యవర్గ సభ్యులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ నాయకుల చందు, శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# మున్సిపల్ కార్యాలయంలో "సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్"

## జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయుటకు గాను వివిధ వార్డులలో తడిచెత్త,పొడిచెత్త వేరు చేసి డంపింగ్ యార్డులోని డిఆర్‌సిసి సెంటర్ కంపోస్ట్ యార్డుకు తరలించుటకు,పట్టణంను పరిశుభ్రంగా ఉంచి పర్యావరణ రహిత వాతావరణమును ఏర్పాటు చేయుటకు పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బందితో పురపాలక సంఘ సమావేశంలో



సమావేశం నిర్వహించారు.గృహీణుల వద్ద నుండి తడిచెత్త,పొడిచెత్త వేరు చేయించి స్వచ్ఛ వాహనములకు అందించేలా వారికి అవగాహన కల్పించి 100% తడిచెత్త,పొడిచెత్తగా వేరు చేయుటకు చర్యలు తీసుకొనుటకు సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేసారు.పారిశుద్ధ్య సిబ్బంది జవాన్లు,పారిశుద్ధ్య పర్యవేక్షకుల సూచనలను పాటించి 100% పారిశుద్ధ్యమును నిర్వహించుటకు కోరినారు.పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనబడుతాయని హెచ్చరించారు.పట్టణంలో పారిశుద్ధ్యమునకు సంబంధించిన ఫిర్యాధులపై వెంటనే చర్యలు తెలుసుకొనుటకు తెలిపారు.నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై పలు మార్లు హెచ్చరికలు జారీచేసిన ప్పటికి వారి పని తీరులో ఎలాంటి మార్పు రాని వారిపై చర్యలు తీసుకో నుటకు కమిషనర్ జి.గంగాధర్‌ను ఆదేశించారు.ఇట్టి సమావేశంలో కమిషనర్ జి.గంగాధర్, మెప్మా ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలె అశోక్,టిఎంసి రజిత,జవాన్లు,పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

## సీతారాములకు పాలాభిషేకం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు కార్తీక మాసం కావడంతో దేవాలయాలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్నారు. మంగళ వారం ఎలిగేడు మండలం లాలపల్లి హనుమాన్ దేవాల యం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి గౌతమిల దంపతుల సీతారా ములకు పాలాభిషేకం చేసి నూతన వస్తు ఆభరణాలు సమర్పించారు. గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో క్రీసెంట్ విద్యార్థుల ప్రతిభ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లా కేంద్రంలో అక్టోబర్ 30న జరిగిన కరాటే పోటీలలో మండలంలోని క్రీసెంట్ విద్యార్థిని,విద్యార్థులు కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. బాలికల అండర్ 14 విభాగంలో గాజ నవీన, యశస్విని, బాలుర అండర్ 14 విభాగంలో టీమ్ కట్ ఆఫ్‌లో వీరగోని హేమంత్, శ్రీనివాస్,రామ్,తేజ,సూర్య,తేజ లు బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఆయాజ్ మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో బాలికలకు ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్డు మంజూరైన పెన్షన్ రావడం లేదు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కార్డు మంజూరైన పెన్షన్ రావడంలేదని మండలంలోని ఆయా గ్రామాల పెన్షన్ దారులు ఎంపీడీవో తరలివచ్చారు. ఎంపీడీవో కార్యాలయం ముందు కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ కార్డు మంజూరైన 2 నెలలు నడుస్తున్న ఇంతవరకు మాకు పెన్షన్ రావడంలేదని వాపోయారు. మాతో పాటు పెన్షన్ మంజూరైన వారికి రెండు నెలల పెన్షన్ వచ్చిందని మాకు ఇంతవరకు రాలేదని సంబంధిత బ్యాంకుకి వెళ్లి పెన్షన్ వివరాలు అడుగుతే పెన్షన్ డబ్బులు ఇంకా పడలేదని బ్యాంకు సిబ్బంది తెలిపారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ స్పందించి నిరుపేదమైన మాకు పెన్షన్ మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఎంపిడివోను వివరణ కోరగా ఆధార్‌కు బ్యాంకు అనుసంధానం చేసుకోకపోవడం వల్ల ఆ పొరపాటు జరిగిందని అందరూ బ్యాంకు లింకు చేసుకో వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామ రాజయ్య, చిక్కుల రాజమల్లు,జాలిగం మదనమ్మ, రణవేనా,మబ్బు రాజయ్య, బండారి లక్ష్మి,జోడు మధృమ్మ,ఈర్ల కొమురయ్య,తదితరులు ఉన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

## మేరు సేవా సంఘ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా మల్లేషం నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల బిజెపి నాయకులు శైలేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మేరు సేవా సంఘ పట్టణ కమిటీ కొత్తగా ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు మాడిశెట్టి మల్లేషం,ఉపాధ్యాక్షులు రాగిల్ల నారాయణ,ప్రధాన కార్యదర్శి రాపర్తి రమాదేవి,కోశాధికారి మ్యాతరి మహేష్,పట్టణ మేరు సంఘ భవనంలో కలిసి వారిని శాలువాతో సత్కరించి,వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి.అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,జగిత్యాల పట్టణ కార్యాలయ కార్యదర్శి నలువాల అశోక్,జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపురం సాయికృష్ణ,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,పట్టణ యువమోర్చా ప్రధాన కార్యదర్శి బొదనపు వినీత్,బిజెపి సీనియర్ నాయకులు కోటగిరి వినయ్,బండపల్లి రాజశేఖర్,ఎలగందుల కిరణ్,మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### - పిఆర్టియు జిల్లా కార్యదర్శి కిషన్

చందుర్తి, ప్రభాతవార్త :



ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి ఎడ్ల కిషన్ అన్నారు. చందుర్తి మండలంలో మంగళవారం పలు గ్రామాల్లో పాఠశాలలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 70 మంది ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, యుగేందర్, లింగయ్య, శ్రీనివాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన జగిత్యాల బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో స్థానిక సులోచన హాస్పిటల్‌లో డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న జగిత్యాల అసెంబ్లీ ఇంచార్జ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ రాగిల్ల సత్య నారాయణ కుమారుడు రాగిల్ల భరత్,జిల్లా నాయకులు దుబ్బాక రమేష్ కుమారుడు దుబ్బాక గణిని జగిత్యాల బిజెపి నియోజకవర్గ నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి పరామర్శించారు.అలాగే వారి ఆరోగ్య పరిస్థితి గురించి డా.ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అడగడం జరిగింది.

## 5న దేవస్థాన షాపు,గోదాము అద్దెకై బహిరంగ వేలం

### ఈవో వేణుగోపాల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాలలోని శ్రీరాజ రాజేశ్వర స్వామి దేవస్థానం (ధర్మశాల) షాపు, గోదాము కిరాయికై ఈ నెల 5న సీల్ టెండర్ కం బహిరంగ వేలం వేస్తున్నామని ఈవో వేణుగోపాల్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల ప్రధాన కూరగాయల మార్కెట్ పక్కన గల షాప్‌తో పాటు నటరాజ్ టాకీస్ ముందుగల గోదాంను మూడు సంవత్సరాల పాటు నెలవారిగా కిరాయి చెల్లించేలా సీల్ టెండర్ కం బహిరంగ వేలం ద్వారా ఇవ్వనున్నామని తెలిపారు.ఆసక్తి కలిగినవారు సీల్ టెండర్ కం బహిరంగ వేలం ద్వారా పొందడానికి ఈనెల 1 నుంచి 4 వరకు సదరు దేవాలయంలో రూ.50 రూపాయలు చెల్లించి టెండర్ షెడ్యూల్ తీసుకొని డిపాజిట్ సొమ్ము షాపుకు రూ.25 వేలు,గోదాముకు రూ.50 వేలు,బహిరంగ వేలం పాటలో చెల్లించి వేలంలో పాల్గొనగలరని ఈవో వేణుగోపాల్ కోరారు.ఆసక్తి కలిగిన వ్యాపారులు,ప్రజలు సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో 05-11-2022 రోజున ఉదయం 10 గంటలకు పాల్గొనాలని ఈవో వేణుగోపాల్ తెలిపారు.

## రక్తదానం చేయడమే నా లక్ష్యం

వేములవాడ, ప్రభాతవార్త :



రక్తదానం చేయడమే తన లక్ష్యమని తొగరి కరుణాకర్ అన్నారు. వేములవాడ పట్టణంలో ముసుకు లచ్చవ్వ(85) అనే వృద్ధ మహిళకు ఏబి పాజిటివ్ అవసరం ఉండడంతో పట్టణంలోని అమృత నర్సింగ్ హోం ప్రైవేటు ఆసుపత్రిలో రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ తన జీవితాశయం వందసార్లు రక్తదానం చేయడమే తన లక్ష్యమని అన్నాడు. ఇప్పటికి 35 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపాడు. అత్యవసర సమయంలో ఎవరికైనా ఏబి పాజిటివ్ రక్తం అవసరం ఉంటే తనకు తెలుపాలని పేర్కొన్నాడు.

మెటుపల్లి వార్త

## మున్సిపల్ కమిషనర్‌ను
# సన్మానించిన నాయకులు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను మంగళవారం టిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గనిశెట్టి ఉమామహేశ్వర్, కళ్ళెపల్లి రమాదేవి, నాయకులు ప్రతాప కృష్ణ, దండ విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి సొల్లు బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, ఎండి అప్సర్, పాసుగంటి కిరణ్‌రెడ్డి, కుర శ్రీనివాస్‌గౌడ్, విజేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్, 10వ తరగతి స్పెషల్
# అడ్మిషన్ డ్రైవ్

హుజూరాబాద్, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ ఇంటర్, 10వ తరగతి స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నవంబర్ 10 వరకు నిర్వహించబడుతుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కో- ఆర్డినేటర్ పుల్లూరి సత్యనారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ద్వారా ఓపెన్ ఇంటర్, 10వ తరగతి ప్రవేశాల కోసం స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ కొరకు నవంబర్ 10 వరకు ప్రత్యేక ప్రవేశాలకు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. ఓపెన్ ఇంటర్, 10వ తరగతి చదువుకోవాలనేకునేవారు అడ్మిషన్ కొరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూరాబాద్ కో-ఆర్డినేటర్ పుల్లూరి సత్యనారాయణరావును సంప్రదించాలని తెలిపారు. వివరాల కోసం 9948842000లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## రాజన్న హుండీ ఆదాయం
# 65 లక్షల 43 వేలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి హుండీ ఆదాయం 65 లక్షల 43 వేలు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. గత 18 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 65 లక్షల 43 వేల 895 రూపాయలు, బంగారం 48 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, వెండి 3 కిలోల 900 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ లెక్కింపు ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పర్యవేక్షణలో జరిగింది. ఆలయ ఏఈవోలు పర్యవేక్షకులు, సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సిరిసిల్ల వారు లెక్కింపులో పాల్గొన్నారు.

# కళాకారులకు హెల్త్ కార్డులను అందజేయాలి

**- కళాకారుల వ్యవస్థాపకుల సంఘం అధ్యక్షులు పోశెట్టి**

వేములవాడ, ప్రభాతవార్త :



కళాకారులకు ప్రభుత్వం హెల్త్‌కార్డులను అందజేయాలని కళాకారుల వ్యవస్థాపకుల సంఘం అధ్యక్షుడు యెల్ల పోశెట్టి అన్నారు. వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయంలో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య జిల్లా కళాకారుల కమిటీ సభ్యుల సమావేశం మంగళవారం వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కార్డులు అందజేసి ఆదుకోవాలన్నారు. కళాకారులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేసి అర్హులైన కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి అలాగే 57 సంవత్సరాలు నిండిన వృద్ధ కళాకారులకు కొత్తగా దరఖాస్తులను స్వీకరించి వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేసి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 5వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంనందు జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య జిల్లా కార్యవర్గం ఎన్నికలు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, 13 మండలాల నుండి కళాకారులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొద్దు రాములు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కోకన్వీనర్ వారాల దేవయ్య, బుర్ర శంకరయ్య, మారం ప్రవీణ్, వివిధ మండలాల బాధ్యులు వనం రాజయ్య, దాసరి అంజయ్య, ఆడెపు చందు, మామిళ్ళ సత్తయ్య, ఎర్రం దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మార్కెట్ పాలకవర్గ
# కమిటీ కసరత్తు పూర్తి

**- నేడు రేపో ఉత్తర్వులు**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి-రుద్రంగి మండలాలను కలిపే రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నేడో రేపో కొలువు దీరనుంది. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని 16 మందితో నియమించుటకు వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ప్రభుత్వానికి, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రతిపాదనలు అందజేశారు. ఇట్టి పాలకవర్గాన్ని నేడో, రేపో ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనున్నారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామ సర్పంచ్ ఏనుగుల జమున భర్త శ్రీనివాస్‌ను నియమించారు. అలాగే వైస్ చైర్మన్‌గా రుద్రంగికి చెందిన కంటే నర్సయ్య డైరెక్టర్లుగా గుగులోతు సుందర్(మానాల), ఎండి బాబా(రుద్రంగి), తలారి మణి(రుద్రంగి), కొండ లక్ష్మణ్(బండపల్లి), కొమ్ము రమేష్(కిష్టంపేట), సిరికొండ మల్లయ్య(చందుర్తి), ఎక్కలదేవి మహేందర్(ఆశిరెడ్డిపల్లి), లకావత్ శత్రులాల్(దేవునితండా), కత్తి శ్రీనివాస్(మర్రిగడ్డ), వరికెల కృష్ణస్వామి (జోగాపూర్), పోతరాజు నాగేశం(రామన్నపేట) నగరం శంకర్(మల్యాల), రుద్రంగి సర్పంచ్ తర్రె ప్రభలత, చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌లను నియమించారు. ఈ మార్కెట్ కమిటీ పాలకవర్గం జాబితా నేడో, రేపో వెలువడనుంది. మార్కెట్ కమిటీ పాలకవర్గంలో పేర్లు రావడంతో పాలకవర్గ కమిటీ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు.

## రాహుల్ భారత్ జోడో యాత్రలో జిల్లా
# కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ గ్రామ నివాసి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ మంగళవారం హైదరాబాద్, షాద్ నగర్, పెద్ద షాపూర్, శంషాబాద్ మీదుగా సాగిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తిరిగి రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కేంద్రంలో, రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకువచ్చి అధికారంలోకి రావడం ఖాయమని, ఈ యాత్రలో అనేక ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా రాహుల్ గాంధీ వెళ్తున్నారని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కృషిని వారికి ఉన్న పట్టుదలతో పూర్వ వైభవం తీసుకువచ్చి అధికారం చేపడతామని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఎంపిపి
# పరామర్శ, ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, టిఆర్ఎస్ నేత సంది సమ్మిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలకు పొట్ట పురుగు తగలి
## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర వరి పంటలో బర్లు మేపుతున్న సందర్భంలో అక్కడికి వెళ్ళిన రైతులు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో రైతులు వేసిన పంటకు పొట్ట పురుగు తగిలి వరి పొలాలు అన్ని దెబ్బతిన్నాయని అందులో 60 శాతం మంచి గుండి 40 శాతం పొట్ట పురుగు తగిలి రైతులు చాలా మంది నష్టపోవడం కాకుండా మంచిగున్న వరికి దుంప రోగం రావడంతో రైతులు పెట్టుబడి పెట్టి.... పెట్టుబడి కూడా రాదు అనే బాధతో వరి పొలాన్ని కంచగా అనుకొని బర్లు మేపుతున్నారు. అలాంటి రైతులు నష్టపోకుండా వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లాలో ఉన్నటువంటి నష్టపోయిన రైతులందరిని గుర్తించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, జంగం కొమురయ్య, బావు మల్లయ్య, యాదగిరి స్వామి, వడ్లకొండ మల్లారెడ్డి, సిరిసాటి వీరయ్య, జంగ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సిడి కిట్స్ పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వ బిపి, షుగర్‌తో బాధ పడుతున్న రోగులకు ఉచి తంగా ఎన్సిడి కిట్స్ లు అందిస్తుందని రోగులు సద్విని యోగం చేసు కోవాలని ఎంపీపీ కూనుమల్ల రమాదేవి అన్నారు. మండలంలో 1769 మంది రోగుల వ్యాధి నివారణ కోసం క్రమం తప్పకుండా మందులను వేసుకోవడానికి ప్రభుత్వం ఈ కిట్స్‌ను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దారబోయిన నర్సింగ్ యాదవ్, కొప్పుల మహేష్, ఎంపీటీసీ అమరగాని మమత, సింగిల్విండో చైర్మన్ వెంకటయ్య, ఎంపీడీవో వేణుగోపాలరావు,తహసీల్దార్ అబూకర్, వైద్యాధికారి సంపత్‌రెడ్డి, కరీముద్దీన్,వసంతలతో పాటు ఏఎన్‌ఎంలు ఆశలు పాల్గొన్నారు.

# బ్రిడ్జి కూలిన ఘటనలో మృతులకు ఘన నివాళులు



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గుజరాత్ కేబుల్ బ్రిడ్జి కుప్పకూలడంతో తలెత్తిన పెను విషాదంలో చాలామంది మృతి చెందగా ఇట్టి దుర్ఘటనపై చలించిపోయిన సుప్రీం కోర్టు న్యాయవాది, కాంగ్రెస్ యువనేత కొమొరెడ్డి కరంచంద్ మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్థులతో కలిసి సోమవారం రాత్రి కొవ్వొత్తులతో మృతి చెందిన వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాలెపు నీలమ్మ, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, చిలివేరి మల్లేష్, కల్లెడ మధు, గంగపుత్ర సంఘ అధ్యక్షుడు పల్లికొండ భూమేష్, ఎల్లేటి మహిపాల్, జార్పుల పవన్, శ్రీధర్‌గౌడ్, బట్టు రఘు, రమేష్, బత్తిని మారుతిగౌడ్, రాజ మల్లయ్య, రాములు, లక్ష్మణ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్, పల్లికొండ ప్రవీణ్, పెంట ప్రణయ్, ఎండి సల్మాన్, పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో
# పోస్ట్ కార్డుల ఉద్యమం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ ఐకాస పిలుపు మేరకు పట్టణంలోని 12వ వార్డులోని మహిళా సంఘం సభ్యులు జాగిరి పుష్ప ఆధ్వర్యంలో మహిళలు ఐటి శాఖమంత్రి కెటిఆర్‌కు పోస్టు కార్డులు వ్రాసి నిరసన తెలిపారు. పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించి మాపై పన్నుల భారం తగ్గించాలని మహిళలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డుమహిళలు జాగిరి పుష్ప, కొక్కుల ప్రసన్న, జాగిరి భవాని, బొంగోని సుందరమ్మ, ముదిగంటి మల్లమ్మ, బత్తిని లక్ష్మి, జాగిరి లత, గంప ప్రియాంక, జాగిరి సరోజన, బొంగోని రాజేశ్వరి, గర్శకుర్తి విజయ, తోడేటి సరిత, జాడి మీన, బొడిగే వజ్రమ్మ, బొంగోని మల్లమ్మ, ఎలిగేటి లక్ష్మి, చిలుకునూరి కావ్య, గోరంటల శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యా ర్థులకు సమ యానికి బస్సులు రాక ఇబ్బంది పడుతుందని ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ రంజిత్ అన్నారు. విద్యా ర్థులకు అనుకూలంగా బస్సులు నడపాలని మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ మండలానికి సమయానికి బస్సు రాకపోవడంతో చదువులకు దూరం అవుతుందని అన్నారు. వివిధ పోటీ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులకు నివాస ధ్రువీకరణ మిగత సర్టిఫికెట్ కోసం ఆఫీస్‌ల చూట్టు తిరిగిన ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు. నివాస ధ్రువికరణ పత్రం ఇవ్వడానికి అఫీసుల చుట్టు తిరిగిన సమయనికి ఇవ్వడం లేదని అన్నారు. విద్యార్థులకు సమయానికి బస్సులు రాక చదువుకు ఆటకం కలుగుతుందని అన్నారు. రాత్రి పూట 7గంటల నుండి 8 గంటల విద్యారులు వెళ్లడం జరుగుతుందని అన్నారు. జిల్లా కన్వీనర్ అక్కమ్ నాగరాజు, టేకు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్యపు ప్రచారం చేసిన వ్యక్తిపై సీఐకి ఫిర్యాధు

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌పై అసత్యపు వీడియో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన కంది సతీష్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి అనే యువకుడిపై హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రోజున సీఐ కిరణ్ గారికి ఫిర్యాధు చేసినట్లు టీఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్నాబాద్, చిత్తారి శ్రీనివాస్, సముద్రాల, గడ్డం బాపురెడ్డి, చిగురుమామిడి, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, హుస్నాబాద్, బస్వరాజు నాగరాజులు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి మునుగోడు రాజకీయంపై పలు ప్రశ్నలు అడిగి, మీరు కూడా రాజీనామా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కంది సతీష్‌రెడ్డి అనే యవకుడు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెప్పిన ఎమ్మెల్యే మాటలను వక్రీకరించి యూట్యూబ్ ఛానల్ ద్వారా వాట్సప్ గ్రూపులలో అసత్య ప్రచారం చేశాడని, ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడిన మాటల్ని కాకుండా తప్పుడు మాటలను, రాతలను క్రియేట్ చేసి ఎమ్మెల్యే మనో భావాల్ని దెబ్బతిసే విధంగా పరువు తీసే ప్రయత్నం చేసిన కంది సతీష్‌రెడ్డి, తండ్రి రాజిరెడ్డిపై చట్టపర చర్యలు తీసుకోవాలని సీఐకి ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు టీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. కేవలం కొంత మంది పని కట్టుకొని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ పై అసత్యపు ఆరోపణలు చేసి అవమాన పరిచే ప్రయత్నాలు మానుకోవాలని, సమస్యల గురించి ఫోన్‌లో అడిగితే ఎమ్మెల్యే గారు విసుక్కోకుండా చెప్పిన సమాధానాల్ని చూసి అయినా నిజం తెలుసుకోవాలని అన్నారు.

## ఈనెల 30వరకు
# లయన్స్‌క్లబ్ ఉచిత
# డయాబెటిక్ వైద్య శిబిరం

మెట్‌పల్లి / మల్లాపూర్ - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరంను మంగళవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ 320జి డయాబెటిక్ చైర్మెన్ లయన్ డా. దిలిప్‌రావు, లయన్ ఉషకిరణ్, ఆర్‌సి లయన్ జడ్సి సి కోట గంగాజీవన్, ఆర్సిఎస్ లయన్ ధనుంజయ్‌లు పాల్గొనగా క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ మాట్లాడుతూ ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 150మందికి పైగా ఉచిత షుగర్ టెస్ట్‌లు చేయించు కున్నారాని తెలిపారు. ఈనెల 30వరకు రోజు వారీగా పట్టణంలోని ప్రతి వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడు తుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూర్ రాకేష్, మాహాజన్ నర్సింలు, ప్రొ. తుకారాం, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, నాంపల్లి పెద్ద శ్రీనివాస్, గంగుల మురళి, మహాజన్ శివకుమార్, మురికి దయాకర్, బొమ్మెల శంకర్, ముత్యం రమేష్, మృత్యుంజయ్, బొప్పరాతి లక్ష్మణ్, దొంతుల ఆంజనేయులు, నర్సింగరావు, చెర్లపల్లి అరుణ్‌దీప్‌గౌడ్, వెంకటేష్, అల్‌రౌండర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో...

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరంను మంగళవారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో సుమారు 100మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిమహిపాల్, రాఘవులు, మగ్గిడి రాజేశ్వర్, లింగమూర్తి, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.




## వినియోగదారుల సమస్యలను పక్షం
# రోజుల్లో పరిష్కరించాలి

### టిఎస్ఈఆర్‌సి చైర్మన్ రంగారావు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :





వినియోగదారుల సమస్యలను పక్షం రోజుల్లో పరిష్కరించాలని టిపిఎస్ఈఆర్‌సి చైర్మన్ రంగారావు సెస్ ఎండికి అదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల సమస్యల ముఖముఖి ద్వారా 28 దరఖాస్తులను స్వీకరించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పుష్పగుచ్చాం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లూజ్‌లైన్, ఇంటిపైన వైర్లు తోలగించుట వంటి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. టెక్నికల్ మెంబర్ మనోహర్, బండారు కిష్టయ్య, సెస్ ఎండి రామకృష్ణ, డిఈఈ రాజేశ్వరి, ఈశ్వర్ ప్రసాద్, ఎఎవో రాజేందర్, జగధీష్, దేవేందర్, సతీష్, వెంకటేశం, బిజేపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు మండలాల ఎఈఈలు పాల్గొన్నారు.

## విలిన గ్రామలను గ్రామ
# పంచాయితీలుగా మార్చాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విలీన గ్రామలను గ్రామపంచాయితీలుగా మార్చలని పెద్దూరు యాదవ సంఘం, అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో తీర్మాణం చేశారు. మంగళవారం యాదవ సంఘంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఉపాధి హామి పనితో పాటు పనులు అనేక రకాల ఇబ్బందులు ఎదురొంటున్నమని అన్నారు. ఇంటి నిర్మాణం అనుమతుల పనితో పాటు పనులు లేవని అన్నారు. వీలిన గ్రామల సమస్యలు పరిష్కరం కావడం లేదని గ్రామ పంచాయితీలుగా మార్చలని డిమాండ్ చేశారు. కూలి పనులకు ఇబ్బందులండవని అన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని గోధూర్ గ్రామంలో పల్లికొండ(గుండ్ల) నర్సమ్మ (105) అనే శతాధిక వృద్ధురాలు ఆనారోగ్యంతో మృతి చెందింది. గోధూర్ ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేసిన నర్సమ్మ, పాఠశాలలోని విద్యార్థులను తన పిల్లలుగా భావించి ఓపికతో సేవ చేయడంతో ఆమెను గ్రామస్థులు గోధూర్ మదర్ థెరిసాగా పిలిచేవారు. కాగా పలువురు నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి విచారం వ్యక్తం చేస్తున్నారు.

# కూరగాయలతో రోడ్డెక్కి ధర్నా



మొదటి పేజీ తరువాయి...

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కూగారయల మార్కెట్ సముదాయం నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూరగాయల విక్రయదారులతో కలిసి వినూత్నంగా ప్రధాన రహదారిపై కూరగాయలు అమ్ముతూ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి మాట్లాడుతూ దశాబ్ద కాలానికి పైగా ఈ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే అధికారంలో ఉండి కూడా ఇప్పటి వరకు ముస్తాబాద్‌లో కూరగాయల మార్కెట్ సముదాయాన్ని నిర్మించకపోవడం శోచనీయం అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేగా ఉండి ఇక్కడ కనీసం కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణం చేయలేదు కానీ మునుగోడును అభివృద్ధి చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ సముదాయాన్ని నిర్మిస్తే ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయని, సముదాయక నిర్మాణం లేక ఎక్కడపడితే అక్కడ రోడ్లపై పెట్టుకొని విక్రయాలు




సాగించాల్సిన పరిస్థితి ఉండదని విక్రయదారులకు, కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పుతాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, దుబ్బాక రాజు, బిసి సెల్ మండల అధ్యక్షులు ఆగుల్ల రాజేశం, మాధురి కిషన్ పట్టణ ఉపాధ్యక్షులు ముక్క నరసింహులు, తలారి నరసింహులు, మచ్చ కొండయ్య, నల్ల వెంకటయ్య, ఫయాజ్ మహమ్మద్, కూరగాయల విక్రయం జరిపే రైతులు, విక్రయదారులు పాల్గొన్నారు.

## భూఅక్రమదారుల నుంచి బాధితులకు న్యాయం చేయాలి

**- జాతీయ మహిళా శక్తి అధ్యక్షురాలు శ్రీవాణి రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల కర్మాగారంకు చెందిన విశ్రాంత ఉద్యోగుల పట్టా భూములను అక్రమదారుల నుంచి విముక్తి కలిగించి బాధితులకు న్యాయం చేయాలని మానవ హక్కుల సభ్యులు, జాతీయ మహిళా శక్తి అధ్యక్షురాలు శ్రీవాణి రెడ్డి కోరారు. కుందనపల్లి భూ బాధితులైన ఎఫ్‌సిఐ శ్రాంత ఉద్యోగుల పక్షాన మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశలో శ్రీవాణి రెడ్డి మాట్లాడారు. అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని గులాం దస్తగిరి, గులాం రసూల్‌కు చెందిన దాదాపు 112 ఎకరాల పట్టా భూములలో కొంత భూమిని రామగుండం ఎరువుల కర్మాగారంకు చెందిన 30 మంది విశ్రాంత ఉద్యోగులు కుందనపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 303, 304, ఇతర సర్వే నెంబర్లలో గల భూమిని కొనుగోలు చేసుకొని పట్టాపొందారని, ఆ




భూమిని దాదాపు 6 ఎకరాల భూమిని ప్రభుత్వ భూములుగా చెప్పి ఇతరులు వాటి చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణాలు చేపట్టి ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ దురాక్రమణకు పాల్పడడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎఫ్‌సిఐ విశ్రాంత ఉద్యోగులు ఇబ్రహీం, షరీఫ్ కొమురమ్మ, లక్ష్మి, బషారత్ అలీ, బాసిత్ తదితరులున్నారు.

# మహిళలకు అండగా షీ టీమ్ సేవలు

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని, మహిళల రక్షణ కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు మహిళలకు, విద్యార్థినీలకు ధైర్యాన్ని కల్పిస్తున్నాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. మహిళలు, బాలికల వేధింపులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న జిల్లా షీ టీమ్‌కు జిల్లా వ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులతో విద్యార్థినీలకు, మహిళలకు ఎంతగానో చేరువైందని అన్నారు. మహిళలు, బాలికలు, వివరాలు ఎక్కడా కూడా బయటపెట్టకుండా వారి యొక్క సమస్యలను కేవలం ఫోన్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్ ద్వారా చెప్పే అవకాశం కల్పిస్తూ మహిళలకు బాలికలకు జిల్లా షీ టీమ్ అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తుంది. ఆపద సమయంలో మహిళలు, విద్యార్థినులు ఎలా స్పందించాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ సబ్ డివిజన్‌లలో విధులు నిర్వహిస్తున్న షీ టీమ్ బృందాలు జిల్లాలోని పాఠశాలల్లో, కళాశాలల్లో, బస్టాండ్, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో షీ టీమ్ బృందాలు సివిల్ డ్రెస్సులో ఉండి ప్రతి రోజు ఆయా ప్రదేశాల్లో నిఘా పెట్టడం జరుగుతుందని అంతేకాకుండా షీ టీమ్ బృందాలు పాఠశాలల్లో, కళాశాలల్లో నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి షీ టీం పని విధానం, ఫోక్సో యాక్ట్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు గురి అయితే ఏవిధంగా స్పందించాలో మొదలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు బాలికలు వేధింపులకు గురైతే వెంటనే 100కు డయల్ చేయాలని లేదా క్యూఆర్ కోడ్, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా షీ టీమ్ ఎస్ఐ నెంబర్ 8712656424 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎలాంటి వేధింపులకు గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీటీంను సంప్రదించాలని కోరారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయించాలి

**- పౌర హక్కుల సంఘం డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో జరిగిన జాబ్స్ కుంభకోణంపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కె.నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదరకుమారస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగాల పేరుతో ఇంత పెద్ద ఎత్తున మోసం జరిగి అమాయక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చోద్యం చూస్తుందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ వద్ద చేసే పనులను పర్మినెంట్ ఉద్యోగాలని మాయ మాటలు చెప్పి యువకులను మోసం చేసి ఒక్కొక్కరి నుంచి 6 నుంచి 12లక్షల రూపాయలు వసూలు చేసి దాదాపు 30 నుంచి 40 కోట్ల రూపాయలు ఈ ఉద్యోగాల మాఫియాలో చేతులు మారాయని వారు తీవ్రంగా ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాలపరిమితి ముగిసిన తరువాత కాంట్రాక్టర్ గుజరాత్‌కు చెందిన చౌదరి రావడంతో ఈ ఉద్యోగాల గుట్టు బట్ట బయలు అయ్యిందని వారు ఆరోపించారు. ఫ్యాక్టరీలో కావాల్సిన కార్మికుల సంఖ్యకు అదనంగా కార్మికుల నియామకాలు చేసి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని, అదనంగా గేట్ పాసులు ఇచ్చిన 380 మంది కార్మికులను వెంటనే వారి దగ్గర వసూలు చేసిన డబ్బు మొత్తం ఒకేసారి ఇవ్వాలని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బాధ్యతగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఈ ఆర్ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీ అనే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు ప్రధాన మంత్రి కార్యాలయానికి కూడా అన్ని విషయాలు వివరిస్తూ ఒక ఫిర్యాదు పంపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే కార్యచరణ ప్రారంభించాలని వారు అన్నారు. లేకుంటే ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం కోసం ప్రజాస్వామ్యయుతంగా పరిష్కారం కోసం పోరాటాలు రూపొందిస్తామని వారు హెచ్చరించారు.

**ఈ స్కాంకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి..:** ఆర్ఎఫ్‌సిఎల్‌లో జరిగిన ఉద్యోగాల కుంభకోణంకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు అన్నారు. అమాయక కార్మికుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఎవరివి వారికి



ఒకే సారి మొత్తం డబ్బులు చెల్లించాలని పౌర హక్కుల సంఘం పక్షాన వారు అల్టీమేటం ఇచ్చారు. కాంట్రాక్టర్ వద్ద చేసే ఈ పనిని పర్మినెంట్ ఉద్యోగాలు అని మాయమాటలతో నమ్మిన వారిని మోసం చేసిన దళారులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మాయ చేసింది కూడా నమ్మిన వారినే ఈ పైరవీకారులుగా వ్యవహరించిన వారందరూ అధికార పార్టీకి చెందిన వారు ఉన్నారని వారు తెలిపారు. ఇదంతా కూడా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కనుసన్నలలో జరిగిందని, ఈ ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి కాంట్రాక్ట్ పొందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ యాజమానితో గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు కలిసి దిగిన ఫొటోలను కూడా వారు విలేకరులకు సూచించారు. మోహన్ గౌడ్, గుండు రాజులకు సబ్ కాంట్రాక్ట్ ఒప్పందం కూడా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ద్వారా ఇప్పించాడని వారు తెలిపారు. అందుకు సంబంధించిన ఫొటోలు కూడా వారు చూపించారు. ఎమ్మెల్యే ప్రత్యేకంగా లేకపోయినా పరోక్షంగా సబ్ కాంట్రాక్టర్లకు పూర్తిగా సహకరించారని, వారిని ఒక రకంగా ఆయన కట్టడిలో ఉంచుకొని ఈ తతంగం అంతా తెరచాటు ఉండి నడిపిస్తున్నారని వారు అభియోగించారు. ఇప్పుడు బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బు లేదంటే ఎలా అని, అవసరమైతే వీరందరి ఆస్తులు జప్తు చేసి బాధితులకు ఇచ్చి న్యాయం చేయాలని వారు అన్నారు. వీలైనంత త్వరగా బాధితుల సమస్య పరిష్కారం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, నారవినోద్, గుమ్మడి కొమురయ్య, బొడ్డుపల్లి రవి, యాదవనేని పర్వతాలు, రెడ్డి రాజుల సంపత్, బండారి రాయలింగు, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, కె.విశ్వనాథ్, మార్వాడి సుదర్శన్ ఉన్నారు.

# పరిమిత వేగం పదిలం... అతివేగం ప్రమాదకరం




**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశానుసారం వాహనదారుల మితిమీరిన వేగానికి కళ్లెం వేయడానికి రాజన్న సిరిసిల్ల పోలీసులు శ్రీకారం చుట్టారు. అతివేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి జరిమానా విధిస్తున్నారు. వాహనాల అతివేగం నియంత్రణ, ప్రజల ప్రాణాల రక్షణనే లక్ష్యంగా స్పీడ్ లేసర్ గన్ ఉపయోగిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సిరిసిల్ల ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలో స్పీడ్ లేసర్ గన్‌తో అతివేగంగా వెళ్లే వాహనాలపై జరిమానాలు విధించారు. అనంతరం ఆర్ఎస్ఐ రాజు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ప్రధాన రహదారుల మీద 60 కిలోమీటర్ల వేగం మించకుండా మరియు మున్సిపల్ గ్రామాల పరిధిలో మూలమలుపుల వద్ద పాఠశాల, కళాశాలల వద్ద 40 కిలోమీటర్ల వేగం మించకుండా ప్రయాణించాలన్నారు. స్పీడ్ లేజర్ గన్ యంత్రాన్ని ప్రతిరోజు వేర్వేరు ప్రదేశాల్లో ఉంచి అతివేగంగా వెళ్తున్న వాహనాల ఫోటోలు తీసి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. జరిమానాలు విధించడం మా ఉద్దేశ్యం కాదని మీ ప్రాణాలు రక్షించడమే మా ముఖ్య విధి అన్నారు. ప్రజలు పరిమిత వేగంతో వెళ్లి జరిమానాలకు దూరంగా ఉండాలని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.



## రోడ్లపై వ్యాపార ప్రకటనలు పెడితే చర్యలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య**

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ మున్సిపాలిటి పరిధిలోని వ్యాపారస్తులు వ్యాపార ప్రకటనల బోర్డులను రోడ్లపై ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఆయన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికుల విధులను పర్యవేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు రోడ్లను అక్రమించి రోడ్లపై తమ వ్యాపార సామాగ్రిని, బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు. రోడ్లపై వ్యాపార ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ కిషన్‌రావు, జవాన్లు ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, పాలకుర్తి అనిల్, రొంటాల సుధీర్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 5లోపు దరఖాస్తు చేసుకోవాలి

**ధర్మపురి, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతి బాపూలే బాలుర డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 5లోపు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జక్కని రాజేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర డిగ్రీ కళాశాలలో బిఎ(ఈపీహెచ్), బికాం(సిఎ), బికాం(బిఎ), కోర్సులు అందుబాటులో ఉన్నాయని, కళాశాలలో దరఖాస్తు చేసుకోదలచిన వారు 9949687730 నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

### దళితుల అర్థికాభివృద్ధి

# కోసమే దళితబంధు

### - ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



దళితులు అర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా దళితులకు రూ. 10 లక్షల అర్థిక సాయం అందిచేసి వారి అర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలం కాచాపూర్‌లో పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన పుష్ప - హరికృష్ణకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన బుక్‌స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దళితుల అభ్యున్నతి పాటుపడుతుందని ఆయన తెలిపారు. దళితులు దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని అర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితుల గురించి పట్టించుకున్న నాథుడే లేడని ఆయన తెలిపారు. దళితుల ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే మాత్రమే వినియోగించుకున్నారే తప్పా వారి అభివృద్ధికి ఏ ప్రభుత్వం పని చేయలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే దళితుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

### ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల డబ్బు తిమ్మయ్యపల్లె కొడిమ్యాల, చెప్యాల, తిప్పాయపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కేంద్రాలకు ధాన్యం తసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు సౌకర్యాలు కల్పించాలని అన్నారు, ప్రభుత్వం వడ్ల ఏ గ్రేడ్‌కు 2060, బి గ్రేడ్‌కు 2040 మద్దతు ధర చెల్లిస్తోందని రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, సహకార బ్యాంక్ ఛైర్మన్ రాజనర్సింగరావు, పోలు రాజేందర్, మారెట్ కమిటి ఛైర్మన్‌నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొలాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజా వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### -దళారులను నమ్మి మోసపోవద్దు
### -చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర..

కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి చివరి ధాన్యం గింజా వరకు కొనుగోలు చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రం, మధురానగర్, కురిక్యాల గ్రామా లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లలో. రైతులు ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర క్వింటాళ్ళకు ఎగ్రేడ్ 2060,బిగ్రేడ్ దాన్యానికి 2040 పొందాలని అన్నారు. ప్రభుతం చివరి గింజా వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుం దని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్ర మంలో మార్కెట్ కమిటి చైర్మన్ లోకని ఎల్లయ్య, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ పుల్కం నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మడ్లపెల్లి గంగాధర్, మేచినేణి నవీన్‌రావు, రైతులు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.



### జాతీయ స్థాయి బేస్ బాల్ ఛాంపియన్‌షిప్‌కు

# అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



జాతీయ స్థాయి బేస్ బాల్ ఛాంపియన్‌షిప్‌కు అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల మెదక్ జిల్లాలోని మందారాబాద్‌లో అమెచ్వర్ బేస్‌బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన స్మరణి అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాటు రజత పతకాన్ని కైవసం చేకుందని ఆయన తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ్యలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు వివిధ క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు కావాల్సి న వనరులను కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసిన వారము అవుతామని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్మరణికి అర్హత పత్రంతో పాటు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

### కలెక్టర్‌ను కలిసిన సినీగేయ రచయిత

# సుద్దాల అశోక్‌తేజ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జి.రవిని మంగళవారం తెలుగు సినిమా కథ పాటల రచయిత,చలనచిత్ర జాతీయ పద్మశ్రీ పురస్కార గ్రహీత సుద్దాల అశోక్ తేజ మర్యాద పూర్వకంగా కలిసారు.



### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు

# దరఖాస్తులకు ఆహ్వానం

ప్రభాతవార్త,గంగాధర..

గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి ఆదర్శపాఠశాలలోని బాలికల వసతి గృహంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరాఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు. వసతి గృహంలో పనిచేయుటకు అసిస్టింట్‌కుక్ ఉద్యోగానికి రెండు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు అభ్యర్థులు స్థానికంగా ఉండి,7వ తరగతి వరకు చదివి ఉండాలని అన్నారు. నెలకు 6వేల 5వందలు జీతం ఉంటుందని తెలిపారు. ఇట్టి ఉద్యోగాలకు బయోడాటాతో ఈనెల మూడవ తేదీన ఎంఆర్‌సి కార్యాలయంలో సాయంత్రం 5 గంటల లోపు దరాఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# జగిత్యాలలో సుద్దాల సందడి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రముఖ సినీగేయ రచయిత,జాతీయ అవార్డ్ గ్రహీత సుద్దాల అశోక్‌తేజ మంగళవారం ఓ శుభ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్ అధినేత గుండేటి రాజు,సుద్దాల అశోక్‌తేజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్‌తేజ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత జగిత్యాల కళా,సాహితీ ప్రియులను కలవడం,వారితో ఆత్మీయతను పంచుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,గద్దె లక్ష్మినారాయణ,పేరంబదుర్ లింబగిరి స్వామి, బట్టు హరికృష్ణ, రఘునందన్,న్యాయవాదులు భూసారపు శ్రీనివాస్‌గౌడ్, చంద్ర మోహన్,మట్టెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజనూ కొంటాం

### -మండలంలో పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం
### -ఐకేపీ, సింగిల్ విండోల పరిధిలో కేంద్రాల ఏర్పాటు
### -ప్రారంభించిన జడ్పీ అధ్యక్షురాలు అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి, జై సేవలాల్ ఊరు తండా, కోనరావుపేట, శివంగాళపల్లి, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో ఐకేపీ,



సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు జిల్లా కలెక్టర్ ఖిమ్యానాయక్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు బంధు పథకం ద్వారా వారి ఖాతాల్లో నగదు జమా చేస్తుందనీ, గత ప్రభుత్వాల వల్ల రైతాంగాం నష్టపోయిందన్నారు. రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్న ఘనత కేవలం సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకవస్తే, గ్రేడ్ ఏ వరి ధాన్యంకు రూ. 2060ల మద్ధతు లభిస్తుందన్నారు. సాధారన రకం రూ.2040లు మద్ధతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. దళారులకు ధాన్యంను అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సీఈవో గౌతంరెడ్డి,సివిల్ సప్లై డీఎం హరికృష్ణ, డీసీవో జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ నరేందర్,ఎంపీడీవో రామకృష్ణ, ప్యాక్స్ చైర్మన్‌లు బండనర్సయ్యాయాదవ్, రామ్మోహన్‌రావు,సర్పంచ్‌లు పోకల రేఖ,శ్రీనివాస్,రాములునాయక్, సురేష్,ఎల్లవ్వ,ప్రవీన్‌నాయక్,సంతోష్, సూర్యనాయక్, మాట్ల అశోక్, జగన్‌నాయక్, ఎంపీటీసీలు గోగు భారతి, చారీ,నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి,ప్రతాపరెడ్డి, శ్రీనివాస్,తిరుపతి రైతులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యం కోసం విద్యార్థుల ధర్నా

- ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలి
- కుర్ర రాఖేష్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల కళాశాల వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ బస్సు సమస్యలు తీరేది ఎప్పుడు సమయానికి బస్సు సౌకర్యం కల్పించేది ఎప్పుడు ఎని న్నిసార్లు వినతి పత్రాలు ఇవ్వాలి, ఎన్నిసార్లు ధర్నా రాస్తారోకోలు చేయాలని ప్రశ్నించారు. విద్యార్థులకు బస్ పాస్‌లు జారీ చేసినప్పుడు ఏ గ్రామం నుండి ఎంతమంది విద్యార్థులు ఎక్కడికి వెళుతున్నారో తెలియదా అని ఆగ్రహించారు. ఆదాయం కోసం బస్ పాస్‌లు జారీ చేస్తున్నారు తప్ప పాసులు జారీ చేసిన తీరుగా రూట్ మ్యాప్ కల్పించి బస్ సౌకర్యం కల్పించడం లేదని చలికాలం సాయంత్రం టైంలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు ప్రయాణం చేసి ఇంటికి చేరే సరికి చీకటి పడుతుందని ఆరోపిస్తూ విద్యార్థుల బస్ సమస్యపై వెంటనే స్పందించి రూట్ మ్యాప్ పరిశీలించి ఉదయం



సాయంత్రం విద్యాలయాల సమయానికి ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

- ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర లభిస్తుందని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి, రైతులు మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణికల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షులు దోర్నాల జయరాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రంగు అంజయ్య, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, సిఈవో బుర్ర నరేష్‌గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీది అంతయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, జనరల్ సెక్రటరీ నులుగొండ శ్రీనివాస్, ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, ఏరా శ్రీనివాస్‌రెడ్డి, దొందడి రమేష్, వెంగళ రమేష్, నేరెళ్ల అనిల్, ఒగ్గు కుంటయ్య, రైతులు, హమాలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండలం మానాలలో రూ.5 లోల ఎస్‌డిఎఫ్ నిధులతో పెద్దమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి మంగళవారం వైస్ ఎంపీపీ పీసరి చిన్న బూమయ్య ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. అలాగే మానాలలో మరో రూ.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవన ప్రహరీకి కూడా భూమిపూజ చేయడం జరిగింది. నిధుల మంజూరీకి సహకరించిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం, జూల భూమన్న, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, దాసరి అశోక్, దులూరి భూమయ్య, తునికి నర్సయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దచర్మ వ్యాధికి ముందస్తు వ్యాక్సినేషన్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని ఆవునూరు గ్రామంలో పశువులకు ముద్దచర్మ వ్యాధి రాకుండా నివారించడం కోసం ముందస్తుగా వ్యాక్సినేషన్ క్యాంపును మండల పశువైద్యాధికారి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించి రైతులకు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీ వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచ్ బుద్ది కల్యాణి, భాను, జేవీవో రమేశ్, షుషుమిత్ర రోహిత్, గోపాలమిత్ర శ్రీకాంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ ఔదార్యం

- కాలేయ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత
- గోవర్ధన్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



తంగళపల్లి, ప్రభాతవార్త : గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ తన ఔదార్యాన్ని చాటు కున్నాడు. తంగళపల్లి మండలం లోని సారంపల్లి గ్రామా నికి చెందిన గుగ్గిళ్ళ నర్సయ్యగౌడ్ కాలేయ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా చేతిలో చిల్లి గవ్వలేని నిరుపేద నర్సయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. నర్సయ్య తమ్ముడు గుగ్గిళ్ళ పర్శరాం ద్వారా నర్సయ్య సమస్యను తెలుసుకొని ఫోన్ పే ద్వారా వారి కుటుంబానికి ఒక లక్ష రూఆపయలు అందించిన గోవర్ధన్‌గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. జిల్లాలో గీత కార్మికులకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని గోవర్ధన్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నర్సయ్య కుటుంబ సభ్యులు ఆర్థికసాయం అందించిన గోవర్ధన్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



విద్యార్థులు నిత్య జీవితంలో వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని మల్యాల మేజర్ పంచా యితీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. మంగళ వారం మల్యా లలోని మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల బేర్ సీడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తిగత పరిశుభ్రత, బాధ్యత అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత వల్ల చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వలన ఎన్నో వ్యాధులు దూరమవుతాయని, పరిసరాలను కూడా పరిశుభ్రత వల్ల చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వలన ఎన్నో వ్యాధులు దూరమవుతాయని పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బేర్ సీడ్ కంపెనీ జిల్లా ఆర్గనైజర్ కోరండ్ల నరేందర్ రెడ్డి, ఏరియా మేనేజర్ నిషు కుమార్, సూపర్‌వైజర్ వెంకటేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీలత, గౌతమి, స్థానిక ఏఎన్ఎం పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ నియామకం

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



వేములవాడ అర్బన్ మండలం లోని రుద్రవరం గ్రామంలో మంగళవారం మత్స్య కారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా తునికి మధు, ఉపాధ్యక్షులుగా తునికి ప్రవీణ్, క్యాషియర్‌గా తునికి శ్రీనివాస్, చింటూ సభ్యులు, బొనగోని జనార్ధన్, తునికి స్వామి, రఘు, శ్రీకాంత్, ప్రశాంత్, కొత్త పాలకవర్గానికి మత్స్యకారుల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



రైతులు మేలైన పంటల దిగుబడి కొరకు తప్పనిసరిగా సేంద్రియ ఎరువుల వినియోగం ఎంతైనా అవసరమని బేర్ సీడ్ కంపెనీ జిల్లా ఆర్గనైజర్ కోరండ్ల నరేందర్ రెడ్డి అన్నారు. మంగ ళవారం ఆయన మల్యాల మండలంలో రైతులకు సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారిని కంపోస్ట్ వల్ల కలిగే లాభాలు, తయారీ వ్యర్థాల సేకరణ అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీర్ సీడ్ కంపెనీ ఏరియా మేనేజర్ నిషు కుమార్, సూపర్‌వైజర్ వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఓదెల కవి రవీంద్ర చారికి సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారుడు బ్రహ్మాండ్ల పల్లి రవీంద్ర చారికి భువనగిరి యాదాద్రి జిల్లాలో ఘనంగా సన్మానించారు. భువనగిరి యాదాద్రి జిల్లా పద్మశాలి కళ్యాణ మండపంలో శ్రీశ్రీ కళా వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి కవితోత్సవం జాతీయ శతదిక కవి సమ్మేళనం నిర్వహించగా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్ర కారులు బ్రాహ్మాండ్లపల్లి రవీంద్రా చారి ఓ మనిషి మేలుకో.... అనే కవిత చదివి వినిపించగా శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా పూల దండ, శాలువా, షీల్డ్‌తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర,తెలంగాణ 134 మంది కవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయి హైమవతి భీమన్న, జిల్లా అధ్యక్షులు కొంపెల్లి నేతాజీ, కట్ల భాగ్యలక్ష్మి, నూకల అశోక్ యాదవ్, ఉమా సత్యం, గజం నుక సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో బిజెపి గెలవాలని శివాలయంలో పూజలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని వేడుకుంటూ గట్టుప్పల్ మండలంలో కరీంనగర్ జిల్లా బిజెపి నాయకులు స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని శివలింగానికి జలాభిషేకం నిర్వహించి, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతుల పేరిట అర్చన నిర్వహించినట్లు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ ముందుకొచ్చే నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన భార్య లక్ష్మి కూడా స్వచ్ఛంధ సంస్థ స్థాపించి ఎంతో మంది మహిళలకు కుట్టు, అల్లికలను ఉచితంగా నేర్పించిన సేవాగుణంతో పాటుగా అనాధలను చేరదీసి అనాథ్రశమం కూడా నడిపిస్తున్నందున వారి సేవలకు ఓటర్ల ఆశీస్సులు ఉన్నందున ఎన్నికల్లో భారీ మెజార్టీ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, టెలీకం అడ్వైసరీ బోర్డ్ మెంబర్ మాడ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అంతం రాజిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దండు కొమురయ్య, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, రావుల శంకరాచారి, కొండాల్ రెడ్డి, గౌరవేణి శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్ తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెంజర్లలో వివాహిత మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన వైష్ణవి(34)అనే వివాహితకు కొడుకు పుట్టడం లేదని మనస్తాపంతో వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ మంగళవారం తెలిపారు. చెంజర్ల గ్రామానికి చెందిన నన్నే కుమార స్వామి తో హుజురాబాద్ కు చెందిన వైష్ణవితో 12ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరి వివాహ దాంపత్య జీవితంలో నాగుగేళ్ల కూతురు ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా కొడుకు కోసం ఎన్ని ఆసుపత్రులు తిరిగిన కొడుకు పుట్టడం లేదని మనస్తాపానికి గురై వైష్ణవి వ్యవసాయ బావిలో దూకి ఆత్మ హత్య చేసుకొని మృతి చెందినట్లు మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతురాలు వైష్ణవి వ్యవసాయ బావిలో దూకి ఆత్మ హత్య చేసుకున్న సుమారు రెండు గంటల్లోనే నీటిపై మృతదేహం కనిపించడంతో వైష్ణవి ఆత్మహత్యపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్ లింగారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ సర్పంచ్ లింగారెడ్డిపై అట్రాసిటితోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాహుల్‌రాయ్ డిమాండ్‌చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాదన్నారు. అందరూ చూస్తుండగానే ఇటీవల నడిరోడ్డుపై చిన్నపెండ్యాల గ్రామ అధికార పార్టీ సర్పంచ్ దళితుడైన బన్నీ మహరాజ్‌ను అసభ్యపదజాలంతో, కులంపేరుతో దూషించినా ఇంతవరకు అతనిపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అగ్రకుల సర్పంచ్‌ని అనే అహంకారంతో తాను రాగానే కుర్చీలో నుంచి లేవలేదనే నెపంతో సర్ధార్ సర్వాయిపాపన్న బిడ్డ బైరి అనిల్‌గౌడ్‌ని కాలితో తన్నడంపట్ల విచారం వ్యక్తంచేశారు. అధికార టీఆర్ఎస్‌పార్టీ చిన్నపెండ్యాల సర్పంచ్ తీరును తప్పుబట్టారు. అనిల్‌గౌడ్‌ను బన్నీ మహరాజ్‌ను బహిరంగంగా దూషించిన సర్పంచ్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాహుల్ రాయ డిమాండ్‌చేశారు. సర్పంచ్‌పై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులకు రాహుల్‌రాయ్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుగు మహేందర్, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, మండలాల నాయకులు సిరిమల్ల ఉపేందర్, జంగిడి శ్రీను, గడ్డంపవన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించిన ఎంపిపి దొడ్డే మమత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ అన్నారు. పెద్దంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ పిల్లలకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తులు కొలతలు వేసి టిహెచ్ఆర్ పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.... ఆరోగ్యవంతమైన పిల్లలు దేశానికి ఆస్తులాంటివారని, ప్రతి గర్భిణీ స్త్రీ కూడా పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన దేశాన్ని తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ దొడ్డే రమ, మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

### - సిపిఎం జోన్ కార్యదర్శి సుంకరి సంపత్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

జిల్లాలో వరి కోతలు మొదలై 20 రోజులైన ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలని సిపిఎం జోన్ కార్యదర్శి సుంకరి సంపత్, సిపిఎం మండల కార్యదర్శి మాతంగి శంకర్‌లు మంగళవారం తిమ్మాపూర్ తహశీల్దార్ కనుకయ్యకు వినతి పత్రం అందజేశారు. దీనిపైన తహశీల్దార్ స్పందిస్తూ 2 రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నాణ్యత ప్రమాణాల పేరుతో ఇప్పటికే రైతాంగాన్ని అన్ని విధాల నష్టం చేస్తున్నారని ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అన్నదాతలను నిలువు దోపిడి చేస్తున్నారు. ఐకెపి సొసైటిలో సెంటర్లు ప్రారంభించకపోవడంతో ఇదే అదునుగా భావించిన కొందరు రైస్ మిల్లర్లు, దళారులు కేవలం క్వింటాల్‌కు 1500 నుండి 1600 రూపాయలు మాత్రమే కొంటున్నారు. రైతులకు నష్టం చేస్తున్న దళారులు, రైస్‌మిల్స్‌పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్‌లో టార్పాలిన్లు, టెంట్లు, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని, నాణ్యత ప్రమాణాల పేరుతో 40 కిలోల ధాన్యం బస్తాకు నాలుగు కిలోల నుండి 8 కిలోల వరకు కట్టింగులు గతంలో కోత పెట్టారని ఈసారి ఎలాంటి కోతలు లేకుండా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో ప్రారంభించకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాజయ్య, బి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెంలో సింగపురం ఇందిర ఇంటింట ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:



మునుగోడు ఉప ఎన్నికల భాగంగా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం, జిల్లేడు చెల్క కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా టీపీసీసీ సభ్యురాలు, కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఇంటింట ప్రచారం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ ప్రచారంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని, బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దోచుక తింటుందని కాంగ్రెస్‌పార్టీ వల్ల గతంలోజరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో భువనగిరి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు గబ్బెట సర్పంచ్ జిట్టెబోయిన రాజు, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు కోళ్లరవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లురి పృథ్వీ, యువజన కాంగ్రెస్ నాయకులు పుల్ల విక్రమ్, కావటి శ్రావణ్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో కార్తీక మాసం భక్తుల సందడి

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది. కార్తీక మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తుల ఆలయానికి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయంలోని క్యూలైన్లు అన్ని నిండిపోయి ఆలయ పరిసరాలు అన్ని రద్దీగా మారాయి. కార్తీక మాసంకు తోడుగా మంగళవారం కలిసి రావడంతో భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టిఆర్ఎస్ యువ నేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన గంట లక్ష్మి, చింతల పాపిరెడ్డి, మేకల రాజయ్య, సబ్బాని సత్య నారాయణ కుటుంబాలను మంగళవారం అతిథి బిల్డర్, టిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డిలు మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్ కుమార్, ఓదెలు, శ్రావణ్, సమ్మయ్య, శివాజీ, రంజీత్‌తో పాటు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రానికి చెందిన శిషుమందిర్ రిటైర్డ్ ఆచార్యులు వనమాముల రంగాచార్యులు మృతి చెందగా అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## విద్యార్థికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ అందచేసిన ఏసీపీ, సీఐ లు

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:



డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటిసంవత్సరం చదువుతున్న విజయగిరి సాయికృష్ణ అనే విద్యార్థికి ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్ చేతులమీదుగా విద్యార్థికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ మంగళవారం అందచేశారు. భూపాలపల్లి జిల్లాలోని మలహాలరావ్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికిచెందిన సాయికృష్ణ నిరుపేద కుటుంబానికి చెందినవాడు అతనికి క్రీడలంటే చాలా ఇష్టం. హ్యాండ్‌బాల్ మొదటిస్థానంలో అలాగే భువనగిరిలో జోనల్‌స్థాయికి రిలే 400/100 గోల్డ్‌మెండల్ సాధించాడు. అలాగే ఈ నెల 9న జరిగే మల్టీ జోనల్‌కు ఎంపికయ్యాడని, అతనికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ లేకపోవడంతో స్పందించిన ఏసీపీ, సీఐలు విద్యార్థికి తమవంతు సహకారం అందించారు. అనంతరం ఏసీపీ రఘుచందర్ మాట్లాడుతూ సాయికృష్ణ క్రీడలపట్ల ఇంకా కృషి పట్టుదలతో ఆడి మరిన్ని విజయాలు సాధించి తాను పుట్టిన ఊరికి మంచిపేరు తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మాజీ ఉమ్మడి వరంగల్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్, పొన్న శేఖర్, కుమారస్వామి, పవన్ పాల్గొన్నారు.

# అక్టోబర్ మాసంలో సింగరేణి ఆర్జీ Iలో 117శాతం బొగ్గు ఉత్పత్తి

**- వార్షికంగా ఇప్పటి 59.5శాతం ఉత్పత్తి - ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అక్టోబర్ మాసంలో సింగరేణి ఆర్జీ 1లో 117శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జిఎం కల్వల నారాయణ వెల్లడించారు. మంగళవారం గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. అక్టోబర్ మాసంలో ఆర్జీ 1కు 3,62,700 టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా 4,23,704 టన్నులతో 117శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, లక్ష్యం కంటే అధికంగా 61,004 టన్నుల ఉత్పత్తి తీసినట్లు తెలిపారు. వార్షికంగా ఆర్జీ 1కు కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో నుంచి ఇప్పటి వరకు 59.5శాతం బొగ్గు ఉత్పత్తి తీసి సింగరేణిలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఆ తరువాత వరుసగా 58.4శాతంతో ఇల్లందు రెండవ స్థానంలో, 57.6శాతంతో మణుగూర్ మూడవ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా నిర్దేశించిన 74 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 46.5శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఏరియా ఉద్యోగులు, అధికారులు కొనసాగుతూ సమష్టిగా పని చేసి వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఆర్జీ 1ను సింగరేణిలోనే మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఓసిపి 5 ఏర్పాటుతో మంథనికి వెళ్లేందుకు గోదావరిఖని గంగానగర్ మీదుగా రహదారిని నిర్మిస్తున్నట్లు, ఈ రహదారి పనులు దరిదాపుగా పూర్తి అయ్యాయని, త్వరలోనే ఈ రహదారిని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ



విలేరుల సమావేశంలో ఎస్ఓటుజిఎం రామోహన్, ఎజిఎంలు జగన్మోహన్ రావు, రామక్రిష్ణ, ఏజంట్లు బి.సైదులు, చిలక శ్రీనివాస్, పిఓ ఓసిపి 5 చంద్రశేఖర్, డిజిఎంలు మదన్ మోహన్, సిహెచ్.లక్ష్మీనారాయణ, నవీన్, ఆంజనేయులు, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, ఎస్ఓ వీరారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రానికి చెందిన జంగపల్లి రవి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకొని 21వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ ఆదేశాలతో మంగళవారం కమాన్‌పూర్ బస్టాండ్ ఆవరణలో లబ్ధిదారునికి తెరాసా నాయకులు చెక్‌ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం సరిత, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, మండల తెరాసా ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాజయ్య, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, తోట వీరయ్య, గడప క్రిష్ణమూర్తి, నడిగొట్టు సంపత్, మట్ట నర్సయ్య, జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, నక్క శంకర్, గొడిశెల స్వామి, చిప్పకుర్తి



శివలింగం, సయ్యద్ నజీబ్, పంతకాని రవి, దుర్గి కుమార్, గుంటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# తెరాసా మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెరాసా కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయంను కిషన్ రెడ్డి తోటి నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ ఆవరణలో తన జన్మదినం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కిషన్ రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, సిద్దిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, తెరాసా మండల ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, మండల యూత్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, నడిబొడ్డు సంపత్, పెండ్లి నారాయణ, నీల రాజయ్య, ఏలబోయిన రామ్మూర్తి, జంగంపల్లి లక్ష్మణ్,



కాసరవి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా కానిస్టేబుల్‌కు ప్రశంస పత్రం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

అక్టోబర్ నెలలో రిసెప్షన్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి గోదావరిఖనిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన రిసెప్షన్ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం సందర్భంగా మంగళవారం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ కె.శ్రీలత రిసెప్షన్ విధుల్లో ప్రతిభ కనబరచగా సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఆమెకు ప్రశంసపత్రాన్ని అందించి అభినందించారు. కాగా రిసెప్షన్ వర్టికల్‌గా ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాన్ని అందుకున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ కె.శ్రీలత కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్ అభినందించి ఇదే స్ఫూర్తితో కొనసాగాలని సూచించారు.



# యాజమాన్యంతో మాట్లాడి వైద్యం ఖర్చులు తగ్గింపు

**డిస్కౌంట్ ఇప్పించిన తెరాసా రాష్ట్ర నాయకులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన పోలుదాసరి నవీన్‌కు ఇటీవల జన్మించిన బాబు అనారోగ్య సమస్యతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ కాగా స్థానిక నాయకులు, సోషల్ మీడియాలో సమాచారం మేరకు వెంటనే స్పందించారని తెరాసా రాష్ట్ర నాయకులు నల్లా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వైద్యం ఖర్చుల్లో 1.30లక్షల రూపాయలను డిస్కౌంట్ చేయించారు. కాగా వైద్య ఖర్చుల్లో డిస్కౌంట్ ఇప్పించిన తెరాసా నాయకులు నల్లా మనోహర్ రెడ్డికి నవీన్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిజాయితీని చాటుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు ఇనుముల ప్రదీప్ తన నిజాయితీని చాటుకున్నాడు. మంగళవారం ఇనుముల ప్రదీప్ కరీంనగర్ నుంచి బైక్‌పై వస్తుండగా, మార్గం మధ్య సుల్తానాబాద్ చౌరస్తా వద్ద ఒక పర్స్ పడిపోయి ఉండటాన్ని గమనించాడు. వెంటనే ఆ పర్సు తీసుకొని అందులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా ఆ పర్సు సుల్తానాబాద్‌కు చెందిన తొర్రకొండ శ్రీనివాస్‌దిగా గుర్తించాడు. అందులో ఉన్న అడ్రస్ ఆధారంగా ప్రదీప్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పర్సు అప్పగించాడు. కాగా ఆ పర్సులో కొంత నగదుతోపాటు క్రెడిట్ కార్డులు, ఏటిఎం కార్డులు ఉన్నాయి. పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్న ఇనుముల ప్రదీప్‌ను శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా దామల తులసి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర మహిళా ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా దామల తులసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన కూడా ఎక్కడా కూడా వెనుక అడుగు వేయకుండా ముందంజ వేస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా ఫొటో గ్రాఫర్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దామల తులసికి ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలిపారు.

## రోడ్డునిర్మాణం పనులపరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ మంగళవారం రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. ఓసిపి 5 నుంచి 11వ ఇంక్లయిన్ వరకు ఉన్న రోడ్డు ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా తొలగించడం జరుగుతున్నందున ఓసిపి 3 ఫేజ్ 2 సిహెచ్‌పి నుంచి 6 సిఎస్‌పి రోడ్డుమార్గం ద్వారా బొగ్గు రవాణా కోసం నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ స్థలాన్ని వారు ప్రారంభించారు. సర్వే మ్యాప్ ద్వారా స్థలాన్ని పరిశీలించి రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఆర్జీ 2 ఎస్ఓటుజిఎం ఎస్.సాంబయ్య, ఆర్జీ 1 ఎస్ఓటుజిఎం రాంమోహన్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి కె.చంద్రశేఖర్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ ఆర్జీ 1 ప్రభాకర్, ఏరియా సర్వే అధికారి బివివి.ప్రసాద్ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారులు ఎం.వీరారెడ్డి, పివి.రమణ తదితరులున్నారు.

## తహశీల్దార్ ముందు బైండోవర్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు అక్రమంగా నిర్వహిస్తున్న వారిని మంగళవారం తహశీల్దార్ దత్తు ప్రసాద్ ముందు బైండోవర్ చేశారు. మంథని ఎక్సైజ్ సిఐ ఆదేశాలతో అక్రమంగా గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై దాడులు నిర్వహించి, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్న వారిని పట్టుకొని తహశీల్దార్ ముందు ఎక్సైజ్ పోలీసు అధికారులు బైండోవర్ చేశారు.

## గుజరాత్ దుర్ఘటనపై ప్రధాని మోడీ, సిఎం భూపేంద్ర పటేల్‌లు రాజీనామా చేయాలి

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల మచ్చ నదిపై కేబుల్ వంతెన కూలడంతో అమాయకులు ప్రాణాలు కొల్పోయారాని ఇట్టి దుర్ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, సిఎం భూపేంద్ర పటేల్‌లు రాజీనామా చేయాలని కా ంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. మంగళ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగరీత్యా రోజువారీ ఉండే గుజరాత్ వాసులు ఆదివారం సెలవు కావడంతో ఆహ్లాదకరం కొరకు కేబుల్ బ్రిడ్జిపైకి రాగా నియంత్రణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. మృతులకు ఒక్కొక్కరికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.10లక్షలు ప్రకటించాలని లేని యెడల ప్రధాని మోడీ, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా

### -మున్సిపల్ కమీషనర్

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు షాపులలో మున్సిపల్ సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించి ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు స్వాధీనం చేసుకుని రూ.30వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ గాని, ప్లేట్లు గాని , గ్లాసులు గాని వాడినచో రూ.5వేల నుండి రూ.50వేల వరకు జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇంచార్జి ఇన్స్‌పెక్టర్ అక్షయ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, విష్ణు, జూనియర్ అసిస్టెంట్ రత్నాకర్, ముజిబ్, పున్నం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -సింగిల్ విండో మాజీ చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సింగిల్ విండో మాజీ చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి పదిరోజుల నుండి వడ్లు కటింగ్ ప్రారంభమయ్యాయని కొనుగోలు కేంద్రాలలో వడ్లు పోసి రైతులు పడిగాపులు కాస్తున్నారాన్నారు. అలస్యం అయిన కొద్ది ధాన్యం రాశులు ఎక్కువై ఇటు రైతులకు అటు కొనుగోలుదారులకు ఇబ్బందులు ఎక్కువైతాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నట్లు తెలిపారు.

# అడుగుఅడుగునా పందుల సంచారం

### యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకోవాలి..నాగేల్లి సాంబయ్య పందులతో కార్మికుల ప్రమాదాలు : ఎంఆర్సీ రెడ్డి

*రామగిరి, నవంబర్01, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని సింగరేణి కార్మికులు నివసించే సెంటీనరీకాలనీలో అడుగుఅడుగునా పందుల సంచారంతో పలువురు కార్మికులు ప్రమాదాలకు గురైతున్నారు. అంతే కాదు కార్మికుల కుటుంబాల సభ్యులు ఎద్దైన పనులపై బయటకు రావాలంటే దుర్వాసనతో అనేక ఇబ్బదులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలోని కార్మికులు నివసించే సెంటీనకాలనీలో గల క్వాటర్లో వీధివీధినా గుంపు గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో నిత్యం వాహనాలపై మూడు షిఫ్టుల్లో డ్యూటీకి వేళ్లే పలువురు కార్మికులు అనేక ప్రమాదాలకు గురైయ్యాతున్నారు. పందులు జనవాసాల మధ్య గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో ఇంట్లో నుంచి చిన్న పిల్లలు బయట తీరుగుతే అంతే సగతులు అసలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత వైద్యాశాఖ అధికారులు చూసిస్తుంటే కార్మిక సంక్షేమంకు సంబంధిచిన అధికారుల నిర్లక్ష్యంతో నిరంతరంగా శ్రీలంకా, ఎస్‌టీ టూ, సి టూ, ఆంధ్రబ్యాంక్ వెనక రాంనగర్, మంథని జేఎన్‌టీయూ కళాశాల ప్రాంతాలతో పాటు నివాసాల మధ్య విచ్చలవిడిగా అడుగుఅడుగునా పందుల సంచారం పెరుగుతుంది. మరీ ఇప్పట్టికైన అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకోవాలి.. నాగేల్లి సాంబయ్య,**



సెంటీనరీకాలనీలోని వీధుల్లో నిరంతరంగా గుంపులు గుంపులుగా సంచారిస్తున్న పందుల సంచారంను అరి కట్టడంకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకోవాలని. అందుకు సెంటీనరీ కాలనీ సంబంధిత గ్రామా పంచాయితీ సహకారం కూడా అందివ్వాలి. అదే విధంగా ఈ పందుల సంచారంపై గతంలోనే జీయంకు విన్నవించడం జరిగిందని అప్పుడు తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. కానీ మళ్ళీ ఈ పందుల సంచారం ఏంటని ఆయన ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమంకు సంబంధించిన అంశం ఇది అని దీనిపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి, సంబంధిత గ్రామ పంచాయితీ సహకారంతో పందుల పంచారంను అరికట్టాలి.. ఆర్జీ3 గుర్తింపు సంఘం మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య,

**పందులతో కార్మికుల ప్రమాదాలు..ఎంఆర్సీ రెడ్డి,**

సెంటీనరీకాలనీ పలు వీధుల్లో పారిశుద్ధ్యలోపం పెరుగుతోంది. దీంతో నిత్యం 24గంటలు పందుల సంచారం అడుగుఅడుగునా పెరుగుతుంది. దీంతో నిత్యం రాత్రి సమయంలో డ్యూటీకి వేళ్లే కార్మికుల వాహనాలకు సడెన్‌గా ఏదురు దురుగా వచ్చి వారి వాహనాలను బోల్తా పడేస్తున్నాయి. దీంతో పలువురు



కార్మికులు అనేక సంద˘ర్భాల్లో చిన్నచిన్న ప్రమాదాలతో అదుష్టవ శాత్తు బయటపడ్డారు. సంస్థ డైరెక్టర్లు, జీయంలు కార్మికుల సమస్యలపై స్పందించి పరిష్కారించాలని చేప్పున్నపట్టికీ సంబంధిత సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో పందుల సంచారం అడుగుఅడుగునా పెరిగి పోతుంది. ఈ పందుల సంచారంను అరికట్టడంకు యజమాన్యం చేప్పాట్టాల్సిన చర్యలపై ఒత్తిడి తీసుకురావడంలో గుర్తింపు సంఘం నాయకులు విఫలమైయ్యారు. ఇప్పటికైన గుర్తింపు సంఘం నాయకులు, సింగరేణి అధికారులు తక్షణమే పందుల సంచారంను అరికట్టాలి..ఆర్జీ3 ఏఐటీయూసీ నాయకులు మందల (రాంచంద్రరెడ్డి) ఎంఆర్సీ రెడ్డి,

# ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కేసీఆర్...!

### - వైయస్సార్ పథకాలను తుంగలో తొక్కారు...
### - ప్రజల గుండెల్లో చెక్కు చెదరని వైయస్సార్ పథకాలు
### - వైయస్సార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల

*మల్యాల, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కేసీఆర్ తుంగలో తొక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలంగాణ వైయస్సార్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా మంగళవారం మేడిపల్లి మండలం కాచారం నుండి మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చేరుకుని వడ్డెర కాలనీ నుండి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు మంగళ హారతులతో స్వాగతించగా, రాజశేఖర్ రెడ్డి బిడ్డగా తాను వచ్చానని తన కోసం మీరంతా రావడం తనకు చాలా ఆనం దంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తా నన్న కేసీఆర్ తమ మంత్రులు, ఎమ్మె ల్యేలకు వరంలా మారిందని, ప్రజలకు లాభం జరిగిందేమి లేదన్నారు. రైతులకు రుణమాఫీ ఉచిత ఎరువులు అందిస్తామని మోసం చేశారని, పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, దళితులకు మూడె కరాల భూమి అందిస్తామని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేదని షర్మిల విమర్శించారు. వైయస్సార్ ఉన్నప్పుడు సామాన్యులకు అండగా ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్‌తో పాటు విద్యార్థుల చదువులకు ఫీజు రియంబర్స్‌మెంట్, పేదలకు ఇండ్లు ఇచ్చి



తెలంగాణ సస్యశ్యామలానికి వరద కాలువ రూపొందించి పేదల గుండెల్లో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణలో తిరిగి రాజశేఖర్ రెడ్డి బిడ్డగా ప్రజలకు సేవ చేస్తానని, రాబోయే రోజుల్లో వైయస్సార్ పాలనతో అధికారంలోకి వస్తామని కూడా ఈ సందర్భంగా షర్మిల అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ తడగొండ సత్యరాజ్ వర్మతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూదరి శివ కుమార్ గౌడ్ ను అభినందించిన కిసాన్ కాంగ్రెస్ అఖిల భారత ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికను పురస్కరించుకుని మునుగోడు మండలం రత్తుపల్లి గ్రామంలో గడప గడపకు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్ధి పాల్వాయి స్రవంతిని గెలిపించాలని ప్రచారం చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకై టిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఓటర్లకు పాధాభివందనం చేసిన జమ్మికుంట నాయకులు పూదరి శివ కుమార్ గౌడ్‌ని కాంగ్రెస్ కురువృద్ధులు కిసాన్ కాంగ్రెస్ అఖిల భారత ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొందండ రెడ్డి అభినందించారు. ఈరోజు చాలా కీలకమని ప్రజలతో మమేకమై గెలుపుకు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. వారి వెంట కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రత్తుపల్లి ఎన్నికల ఇంచార్జీ పత్తి కృష్ణారెడ్డి, చింతల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యంలేని సంచులనే వినియోగిద్దాం : ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు

నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త

పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండేందుకు,కాలుష్యంలేని సంచుల (క్యారి బ్యాగ్)లనే వినియోగిద్దామని స్థానికి ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని ఎంపిపిఎస్ పడమటి గడ్డతండాలో లయిన్సుక్లబ్ ఆధ్వర్యంలో పరా ్యవరణ సహిత బ్యాగులతోపాటు నోటు పుస్తకాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారిందన్నారు.ప్లాస్టిక్ వాడకంలేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటు ఒదన్నారు.ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా,క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగిపోతుండటంతో, తెలి యకుండాను ప్రమాధాన్ని మనకుమనమే వెంటతెచ్చుకుంటున్నా సంగతిలా ఉందన్నారు.ప్లాస్టిక్ సంచులను సరిగ్గా పారవేయకపోతే ఇవన్నీ పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థలోకి చేరి నీటికి అడ్డుపడటంతో అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగచేస్తు నీటి ద్వార వచ్చే వ్యాదులకు నాందిపలుకుతున్నాయన్నారు.ఇదే విదంగా ప్లాస్టిక్ డ్రైనేజీలోనే కాకుండా భూమిలో చేరి ఇంకిపోకపోవడంతో విషదాతువులన్నీ అయా ప్రదేశాలో ్లని భూమితోపాటు నీటిలో చేరి విషతుల్యం చేస్తు సకల జీవుల ఆరోగ్యాల మీద ప్రభావం చూపుతున్నాయన్నారు.అందకు ప్లాస్టిక్‌లేని పర్యావరణ సహిత బ్యాగులను వాడాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఎచ్ఎం స్వామి,ప్రైమరి సూ ్కల్ ఎచ్ఎం సంపత్‌రావు,లయన్స్‌క్లబ్ బాద్యులు లింగమూర్తి,మధు, పాఠశాల ఎచ్ఎం ప్రేమ్‌చంద్,గణేష్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తండాలను జి.పిలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

పెద్దవంగర,నవంబర్ 01,ప్రభాతవార్త

తండాలను గ్రామపంచాయితీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పడమటి తండా గ్రామానికి చెందిన ధారవత్ బిక్నకు రూ.42వేల5వందల రుపాయల సీయం సహాయనిధి చెక్కును సర్పంచ్ ధారవత్ రాజేందర్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.గత ప్రభుత్వాలు గిరిజనులను పట్టించుకోలేదని, తండాలను గ్రామపంచాయితీలుగా ప్రకటించిన ఘనత సీయం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పోరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీయం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరిని ఆపన్న హస్తాన్ని అందిస్తూ పేదలకు అండగా నిలుస్తురన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ ,మండల అధికార ప్రతినిధి బానోతు సోమన్ననాయక్,నాయకులు బుజ్జమ్మ,సుంకరి అంజయ్య,మైబు,రాయరపు స్వామి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## 9వరకు అమరవీరుల సంస్మరణ సభలు

నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త

నేటి నుండి ఈ నెల 9వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించుకోనున్నట్లు సిపిఐఎంఎల్ ప్రజాపంధ నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శి ఇరుగు అనీల్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. .ప్రతి సంవత్సరం నవంబర్ 1నుండి9వరకు అమరుల చేసిన సేవలను స్మరి ంచుకుంటూ సంస్మరణ సభలను నిర్వహించుకునే కార్యక్రమంలో బాగంగా మండలంలోని ఆలేరు స్టేజీవద్ద ఉన్న అమరుడు కామ్రేడ్ గణపతి స్థూపంపై జెండాను ఎగురువేసి,ఘన నివాళ్ళర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు కనీస మౌళిక సమస్యలు పరిష్కరించేవరకు విప్లవోద్యమం సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల వెంకన్న,పివైఎల్ నాయకులు కావటి రమేష్,ఏఐఎంకెఎస్ నాయకులు వెంకన్న,క్రిష్ణ,అమరుడు గణపతి కుటుంబం తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా ప్రాంగణం స్థల సేకరణకు పరిశీలన

నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త

మండల కేంద్రంలో క్రీడాప్రాంగణకు స్థల సేకరణను చేస్తున్నట్లు స్థానిక తహాశీల్దార్ యోగీశ్వర్‌రావు,ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు.ఈ సందర్భ ంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం యువకులు, విద్యార్థులను ఆటల్లో ప్రోత్స హించేందుకు చేపడుతున్న క్రీడా ప్రాంగణంను మ ండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికిగాను ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌తోపాటు,మోడల్‌స్కూల్‌లో ఉన్నటువంటి గ్రౌండ్‌ను పరిశీలించామన్నారు.తదుపరి నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఈజిఎస్ టిఏ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నగూడూరు, నవంబర్, 01, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దారమల్ల నాగేశ్వరరావు మృతి చెందగా అందుకు అతని కుటుంబం ఆర్థిక పరిస్థితులలో ఉండడం వలన గ్రామానికి చెందిన సర్పంచ్, ఎంపీటీసి, గ్రామస్తులు మంగళవారం ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు పుల్లమ్మ మల్లేశం, ఎంపీటీసి భర్తపురం ఉదయమ్మ కొమెరెల్లి, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకి నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇస్మాయిల్ పాషా, యూత్ అధ్యక్షులు భర్తపురం సాయి, ఉపాధ్యక్షులు జక్కుల మురళి, నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్లు, యాకూబ్ రెడ్డి, రాజు, జోసెఫ్, రమేష్, వెంకన్న, శ్రీను, నాగరాజు, సాగర్, మల్సూర్, యాకన్న, హరీష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సమతుల్య ఆహారం మేలు

నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త

విద్యార్థినీ,విద్యార్థులకు సమతుల్య ఆహారం ఆరోగ్యవంతమైన శారీరక ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందని అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్టు



చైర్మెన్ జీవనవీణ రచయిత్రి సంకెనపల్లి కీర్తనరెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మోడల్‌స్కూల్‌లో అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్టు ద్వార సుమారు 750మంది విద్యార్థినీ,విద్యార్థులకు తాను చేస్తున్న సామాజిక సేవలో బాగంగా పండ్లను పంపిణీ చేస్తున్నట్లు ట్రస్టు చైర్మెన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం

### - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్

మహబూబాబాద్, నవంబర్, 01, ప్రభాతవార్త:

కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ హక్కులను సాధించుకుందామని




ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ, మండల ఏఐటియుసి ప్రధమ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడు దామని, కార్మికుల చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. బిజెపి మోడీ కేవలం ఆదాని, అంబానీలకే చట్టాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేషపల్లి నవీన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, సోమయ్య, వంకాయలపాటి జకరయ్య, గుగులోతు రాము, లావుడ్యా, బిచ్చు, బాలాజి, తండ సందీప్, బూర్గుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు చూపి వాహనాలు తీసుకెళ్లాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్, 01, ప్రభాతవార్త:

పోలీసులు వివిధ కేసులలో పట్టుకున్న వాహనాలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖాధికారి వెబ్‌సైట్లో పూర్తి వివరాలను పొందుపర్చడం జరిగిందని వాహన యజమానులు ఆరు నెలల లోగా సరైన పత్రాలు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని ఆర్ఐ (ఎంటీవో) పూర్ణచందర్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లో ఉన్న వాహనాలను గుర్తించి యజమానులు వాటి సరైన పత్రాలను చూపించాలని పూర్తి సమాచారం కోసం 87126 56916ని సంప్రదించాలని కోరారు.



# శివాలయంలో ఆకాశదీపారాధన

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసంలో అంత్యంత ప్రాధాన్యతనిచే ఆకాశ దీప ఆవిష్కరణ వేడుకను స్థానిక సనాతన శివాలయంలో ప్రతి నిత్యం నిర్వహి



స్తున్నారు. కార్తీకమాసారంభానికి సూచికగా ఈ ఆకాశదీపాన్ని ఆవిష్క రించడం ఆనవాయితీ. హరిహరులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెప్పుకునే కార్తీకమాసంలో అనంతుడు, సర్వవ్యాప్తియైన ఆ శ్రీమన్నారయణుడిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు ఆకాశదీపాన్ని అలంకరిస్తారు. ఇంటింటికి ఇది సాధ్యపడని పరిస్థితిలో కార్తీకమాస పూజలు నిర్వహించే ఆలయాల్లో ఈ ఆకాశదీపాన్ని ఎగురవేస్తారు. గూడూరులోని కాకతీయుల కాలం నాటి శివాలయంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఆలయంలో కార్తీకమాస వేడుకలు నిర్వహిస్తున్న క్రమంలో తొలిరోజునాడే ఆకాశదీపానికి పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ప్రతి నిత్యం చీకటి పడే సమయంలో ఆకాశదీపాన్ని ఆవిష్కరించే ప్రక్రియలో భాగంగా మంగళవారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల శివనామస్మరణ మధ్య అర్చకులు ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. ఆలయంలోని గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ఏకశిలపై విగ్రహాల రూపంలో కొలువుదీరి ఉన్న శివపార్వతులను దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని చకృతండా గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన




పుప్పాల కృష్ణ కుటుంబ సభ్యులను మంగళవారం సర్పంచ్ బానోతు మంగబాలాజీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా తమ వంతు సాయంగా కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యాన్ని అందజేసారు. కృష్ణ కుటుంబానికి టిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింబా, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లక్కం సంజీవతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నర్సరీల అభివృద్ధికి కృషి చేయాలి

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టడంతో పాటు అవసరమైన అన్ని రకాల మొక్కలను విస్తృతంగా పెంచి వాటి పరిరక్షణకు వనసేవకులు కృషి చేయాలని ఎంపిడిఓ రోజారాణి కోరారు. మండలంలోని వనసేవకులకు ధనసరి ఫారెస్టు నర్సరీలో మంగళవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణాశిబిరాన్ని ఎంపిడిఓ ప్రారంభించి మాట్లాడారు. వచ్చే సంవత్సరం హరితహారం కింద గ్రామాలలో మొక్కలు నాటే లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో ప్రతికూల వాతావరణాన్ని తట్టుకొని మొక్కలు కాపాడుకునే మెళుకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రఘుపతిరెడ్డి, ఎపిఓ నరేష్, ఎఫ్‌బిఓ నవీన్, టిఎలు, పంచాయతి కార్యదర్శులు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.



# క్రీడామైదానం ఏర్పాటు చేయాలని వినతి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల కేటగిరిలలో ఉద్యోగపోస్టులను భర్తీచేస్తున్నందున శరీరవ్యాయామం పెంపొందించుకోవడానికి సరియైన



క్రీడామైదానం ఎంతో అవసరమని తక్షణమే మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటుకు పూనుకోవాలని తెలంగాణ యాదవ మహసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్‌కు వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల కేంద్రంలో క్రీడామైదానం లేకపోవడంతో వ్యాయామం, దేహదారుఢ్య పరీక్షలకు ఎంపిక కోసం సరియైన వసతి లేకపోవడంతో రోడ్ల వెంట అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉద్యోగాల ఎంపికకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బత్తిని సంపత్, గంగావత్ అరుణ్, లచ్చు, సాయి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఆలస్యం చేయక దృవీకరణ పత్రాలను జారిచేయాలి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*

పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు సన్నదం అవుతున్న మండల పరిధిలోని ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఆలస్యం చేయక వెనువెంటనే సంబందిత దృవీకరణ పత్రాలను జారిచేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ ఏసుమల్ల రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 10వరకు పార్ట్-2 దృవీకరణ పత్రాల పరిశీలన ఉన్నందున ధరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు త్వరగా జారిచేసి సహకరించాలని, సమయానికి పత్రాలు అందకపోతే బంగారు భవిష్యత్‌ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన కోరారు.



# గెస్ట్ లెక్చరర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ, నవంబరు1, ప్రభాతవార్త:*

జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ జనగామ నందు ఎంఎల్‌టి ఒకేషనల్‌లో బోధించుటకై ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్, బీఫార్మసీ, ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, ఎంబీఎస్‌లలో ఏదైనా విద్యార్హతలు గల అభ్యర్థులు ఈనెల 4(శుక్రవారం) సాయంత్రం 4గంటల వరకు ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందచేయగలరని ప్రిన్సిపాల్ కోరారు. పూర్తి సమాచారానికి 9347877828ను సంప్రదించగలని తెలిపారు.

# నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు

## - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 01, ప్రభాతవార్త:*

జిల్లాలో నైపుణ్యం కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు అర్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కళాశాల ఆవరణలో జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విఓఎల సంఘం అధ్యక్షురాలిగా సునిత

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*

మండల విఓఎల సంఘం అధ్యక్షురాలిగా తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన విఓఎ తీగల సునితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 52 గ్రామైక్య సంఘాలకు చెందిన విఓఎలు మంగళవారం మండల కేంద్రంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మేడి లక్ష్మి, ఉపాధ్యక్షుడిగా చాగంటి శ్రీనివాస్, సహాయ కార్య దర్శిగా లక్ష్మణ్‌నాయక్, కోషాధికారిగా వచ్చాల సాంబయ్య, గౌరవ అధ్యక్షుడిగా భూక్య నెహ్రూనాయక్‌లు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఐకెపి అధికారులు, విఓఎలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ ఎన్నికలో ఎంపిఎం రాజీర్‌తో పాటు పలువురు సిసిలు పాల్గొన్నారు.



# సంక్షేమ నిధులు సద్వినియోగపరచాలి

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్ చేసారు. మండలంలోని విలేజి కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన భవన నిర్మాణ కారి ్మక సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లేబర్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈనెల 8, 9 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం



రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మొదటి రోజు నిర్వహించే ర్యాలీలో పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎడెల్లి మల్లేషం, ఎస్కే పాషా, పెండెల లక్ష్మణ్‌రావు, మేకల వెంకన్న, గీస పిచ్చయ్య, ఆంజనేయులు, యాకయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

## - ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి

*జనగామటౌన్, నవంబరు1, ప్రభాతవార్త:*

రౌడీసీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి సూచించారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడి ్డ మాట్లాడుతూ రౌడీషీటర్లందరూ సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి క్రిమినల్ కేసులలో ఎలాంటి ప్రమేయం ఉండకూడదని, రౌడీసీటర్లకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదైనా వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమంలో సీఐ ఎ.శ్రీనివాస్, ఎస్ఐలు ప్రవీన్, జీనత్, రుక్మాచారి, శ్రీనివాస్, ఏఎస్ఐ సాంబరెడ్డి, కానిస్టేబుల్ మల్లేశ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు అండగా షీ టీమ్స్

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న షీ టీమ్స్ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లు, రద్దీగా ఉండే ప్రాంతాలు, మహిళలు పని చేసే ప్రదేశాల్లో షీ టీమ్స్ సివిల్ డ్రెస్సుల్లో ఉండి ప్రతి రోజు నిఘా పెట్టడం జరుగుతోంది. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో షీ టీమ్స్ పోలీసులు వందలాది అవగాహన కార్యక్రమాలను నిర్వహించి షీ టీమ్‌లు పని చేసే విధానం, పోక్సో ఆక్ట్, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబం క్రైమ్స్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, అమ్మాయిల వేధింపులకు గురి అయితే ఎలా స్పందించాలి తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలల వద్ద, బస్టాండ్ ప్రాంతాలలో వెంటపడి వేధించిన అల్లరి మూకలకు తగిన బుద్ధి చెబుతున్నారు. సివిల్ డ్రెస్సులో ఉంటూ పోకిరీలను గమనిస్తుంటారు. అసభ్యకరంగా మాట్లాడడం, ప్రవర్తించిన సంఘటనలను రికార్డింగ్ చేస్తారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు ఆరు కేసులు నమోదు చేశారు. ఒక పెట్టి కేసు కాగా 26 మందికి అవగాహన కల్పించారు. కళాశాలల్లో 103 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని 145 హాట్‌స్పాట్స్‌ని 877 సార్లు తనిఖీ చేశారు. మహిళలు, విద్యార్థినీలు,







బాలికలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 కానీ జిల్లా షీ టీమ్ నంబర్ 8712656425, షీ టీమ్ ఎస్ఐ నంబర్ 8712656424 లకు ఫిర్యాదు చేయవచ్చు.

**ఎలాంటి వేధింపులకు గురైనా షీ టీమ్స్‌ను సంప్రదించాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

జిల్లాలో మహిళలు, విద్యార్థినీలు ఎలాంటి వేధింపులకు గురైనా ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్స్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోరారు. షీ టీమ్స్ పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు ఎక్కడ కూడ భయట పెట్టకుండ వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా లేని పక్షంలో క్యూఆర్ కోడ్ ద్వారా చెప్పే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కుటుంబ సమస్యలతో వచ్చిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పంపించడం జరిగిందన్నారు. కళాశాలల వద్ద వేదించిన పోకిరీలకు బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. మహిళలు, విద్యార్థినీలు భయపడకుండ పిర్యాదు చేయాలని జిల్లాలోని షీ టీమ్స్ వారికి అండగా ఉంటాయని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినీలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# భారత్ జోడోలో గల్ఫ్ కార్మికుల డిమాండ్లు

**- గల్ఫ్ జెఏసి ప్లకార్డుల ఆవిష్కరణ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో మంగళవారం శంషాబాద్ నుండి బోయినపెల్లి మార్గంలో ఆసక్తికర సంఘటన జరిగింది. "స్టేట్ యాత్రీ" పాసులు కలిగిన ఇద్దరు యువకులు ప్లకార్డులు పట్టుకుని భారత్ జోడో యాత్రలో నడుస్తుండగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షనేత (సీఎల్పీ లీడర్) భట్టి విక్రమార్క, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌లు గమనించి వారిని దగ్గరకు పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ వలస కార్మికులకు కెసిఆర్ ఇచ్చిన హామీలను నురవేర్చలేదని, మంచిర్యాల జిల్లా జన్నారంకు చెందిన పెరుగు మల్లికార్జున్, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌కు చెందిన దీటి నర్సింహులు వారికి తెలిపారు. తాము తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (గల్ఫ్ జెఏసి)కి ప్రాతినిధ్యం వహిస్తున్నామని అన్నారు. దేశ సమగ్రత కొరకు రాహుల్ గాంధీ చేస్తున్న ఈ యాత్ర ద్వారా తమ సమస్యలను ప్రపంచానికి తెలియజెప్పడానికి అడుగులో అడుగువేసి నడుస్తున్నామని వారు వివరించారు. డిమాండ్ల సాధనలో గల్ఫ్ జెఏసి ప్రతినిధుల నిబద్ధత, పట్టుదల పట్ల ముగ్ధులైన భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, కాంగ్రెస్ నాయకులు డా. శ్రావణ్‌కుమార్‌లు హైదరాబాద్, బహదూర్ పురలోని లెగసీ



ప్యాలస్‌లో ఏర్పాటు చేసిన యాత్రీస్ క్యాంప్ (వసతి శిబిరం)లో ప్లకార్డులను ఆవిష్కరించారు. భారత ప్రభుత్వం రూ.10 లక్షల ప్రవాసి భారతీయ భీమా యోజన పథకాన్ని అన్ని క్యాటగిరీల గల్ఫ్ కార్మికులకు అందుబాటులోకి తీసుకురావలని, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి అనే డిమాండ్లతో ఉన్న మూడు ప్లకార్డులు సహా యాత్రీలను విశేషంగా ఆకర్షించాయి.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**- ఆదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోషఖ ఆహార లోపం ఉన్న పిల్లలకు ఎత్తుకుతగ్గ బరువు లేని 90 మంది పిల్లలను గుర్తించి వారికి ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ అగర్వాల్, కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు దిడ్డి రాము, పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, కాల్వాల దీప్తి, కిషన్ రెడ్డి, పొనగంటి విజయ మల్లయ్య, డిప్యూటి డిఎమ్‌హెచ్ఓ చందు, డాక్టర్లు ఉడుగుల సురేష్, పిల్లల డాక్టర్ రమేష్, తులసీదాస్, డిడబ్ల్యూఓ సబిత, ఏసిడిపిఓ మనెమ్మ, అంగన్ వాడీ టీచర్లు, ఆర్‌పిలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధుపై క్లస్టర్ అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అగర్వాల్ దళిత బంధు యూనిట్లపై క్లస్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇల్లందకుంట, వీణవంక మండలాలలో ఇప్పటి వరకు మంజూరైన యూనిట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండవ దఫా దళిత బంధు నిధుల మంజూరుకై నివేదిక అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఇంకా దళిత బంధు ఖాతాలో డబ్బులు పడి ఉన్న యూనిట్స్ ప్రారంభించమని వారిని గుర్తించి వెంటనే దుకాణాలను తెరుచుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా గతంలో పొందిన యూనిట్ల పనితీరును పరిశీలించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీలత, ఎస్‌సి కార్పోరేషన్ ప్రత్యేకాధికారి సురేష్, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్‌తో పాల్గొన్నారు.

# జిల్లాలో 11,400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

**- ఇండోనేషియా, మలేషియా, దక్షిణా అమెరికా దేశాలలో భారీ డిమాండ్**

**- జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఈ సంవత్సరం 11,400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ నర్సరీ నందు ఉద్యానవన,



పట్టుపరిశ్రమతో బాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయ సహచరుకులు, ఉద్యానవన అధికారులతో ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 11,400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందన్నారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్లలో రైతులను గుర్తించి వారిచే మొక్కలకు సంబంధించిన డీడీలను కట్టించవల్సిందిగా సూచించారు. ఆయిల్ పామ్‌సాగు నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని, నాలుగు సంవత్సరాల తర్వాత ఆయిల్ పామ్‌లో అంతర పంటలు కాటన్, మిరపతోట పంటలఉ పండించవచ్చని అన్నారు. ఇండోనేషియా, మలేషియా, దక్షణ అమెరికా దేశాలలో ఆయిల్ పామ్‌కు భారీ డిమాండు ఉందన్నారు. ఎంపిక చేసిన రైతులందరికి జనవరి 2023 సంవత్సరం నుండి మొక్కలను పంపిణీ చేయబడుతుందన్నారు.

జిల్లా ఉద్యానవన అధికారి బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కోతుల బెడద లేని పంట అని, ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఒక ఎకరం నాటితే ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయల నుండి లక్షా ఇరవై వేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవచ్చునని,




రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా నిర్వహణ ఖర్చులు, సబ్సిడి బిందు సేద్య సదుపాయం కల్పించబడునని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాకు లోహియా కంపెనీని ప్రభుత్వం కేటాయించిందని ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారులు తమ లక్ష్యానికి అనుగుణంగా రైతులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రియాంక, జిల్లాలోని వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, లోహియా కంపెనీ సిబ్బంది, ఆత్మ, పట్టు పరిశ్రమ అధికారులు, చిగురుమామిడి తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ ఎంపిడీఓ ఎం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.